


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 29 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 94

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్యమాసం బహుళ చవితి తె.6.19, పుభ సా.5.13 వ్యర్థం రా.01.12 నుండి 2.59 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.16 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు



## అందరి హృదయాల్లో

# రాముడు

- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ
- భారత రాజ్యాంగంలో సీతారామలక్ష్మణుల చిత్రాలకు ప్రాధాన్యం

అందరి మాటల్లో రాముడు - అందరి హృదయాల్లో రాముడు.. మన్ కీ బాత్‌లో ప్రధాని.. భారత రాజ్యాంగలోని పార్ట్-3 ప్రారంభంలో రాజ్యాంగ నిర్మాతలు సీతారామలక్ష్మణుల చిత్రాలకు స్థలాన్ని కేటాయించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన్ కీ బాత్ 109వ ఎడిషన్ సందర్భంగా అమృతోత్సవ కాలంలో మనమందరం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరువుకున్నామని చెప్పారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు సైతం కూడా 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందని హర్షం వ్యక్తం చేశారు. తీవ్ర మేధోమథనం తర్వాతే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, మూడో భాగంలో పౌరుల ప్రాథమిక హక్కులను వివరించారని తెలిపారు.

3లో



## 9వ సారి బీహార్ సీఎంగా

# నితీశ్ ప్రమాణం

- ఉదయం రాజీనామా.. మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం
- ఇండియా కూటమి నుంచి వైదొలిగినట్టు ప్రకటన
- ఎన్డీయేలో చేరుతున్నట్టు స్పష్టీకరణ
- ప్రస్తుత పరిస్థితుల వల్లే బీజేపీ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటు
- నితీష్‌తో సహా మరి ముగ్గురు మంత్రుల ప్రమాణం

3లో

## ఏపీలో 21 మంది

# ఐఏఎస్‌ల బదిలీ



2లో

## విద్యాశాఖా మంత్రిగా

# కోదండరాం?



- ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇస్తున్న ప్రభుత్వం
- ప్రజల మనసు చూరగొనేలా సీఎం రేవంత్ నిర్ణయాలు
- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలన్నదే రేవంత్ లక్ష్యం

3లో

## ముమ్మరంగా కసరత్తు

# కొలిక్కి వస్తున్న ప్రక్రియ

- ముఖ్యమంత్రి దృఢ సంకల్పం
- తప్పిదాలను లోతుగా అధ్యయనం చేస్తున్న హై లెవెల్ కమిటీ
- ఫిబ్రవరి మొదటి వారంలో మరోసారి భేటీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన అంశాల్లో ఒకటి ధరణి పోర్టల్‌లో సమూల మార్పులు తెచ్చే దిశగా యుద్ధ ప్రాతిపదికన కొసదత్తు జరుగుతోంది. ఈ విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. వాస్తవానికి ధరణి అవసరం ఎన్నికల సమయంలో ప్రచార అస్త్రంగా మారింది. రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించడానికి భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ప్లాట్ఫామ్ ఇది. దీనిపై సుదీర్ఘకాలంగా పెద్ద వివాదం నడుస్తూ వస్తోంది. ధరణి పోర్టల్ వల్ల ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, భూములు ఉన్న రైతులు తమ పేర్లను ఇందులో రిజిస్టర్ చేయించుకోలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వస్తే దీన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల ప్రచారంలో సమయంలో ప్రకటించారు రేవంత్ రెడ్డి. ప్రజావాణిలో సైతం దీనికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ధరణి పోర్టల్ పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు.

3లో





5లో

## ముగిసిన తొలి టెస్టు

# భారత్‌కు ఘోర పరాభవం

- చేజేతులా ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన భారత్
- హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా తొలిటెస్టులో ఓటమి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్ బాధితులే..

# మా ప్రచారకర్తలు

- ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అలాంటి గడ్డకు ఆపరేషన్ చేయాలి
- జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలందరూ బాధితులే
- జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు, అర్జునుడు కాదు, భస్మాసురుడు
- ఓట్లేసిన ప్రజల నెత్తిపైనే చేతులు పెట్టారు
- అన్నా క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదల ప్రతినిధా?
- వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు
- 5 కోట్ల మంది స్టార్ క్యాంపెయినర్లు
- ఐదేళ్లలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది
- నెల్లూరులో రా.. కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

వైసీపీ పాలనలో ఈ రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. ఐదేళ్లలో అందరూ బాధితులే. ప్రజలిచ్చిన అధికారాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేశారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? జగన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ బాధితులే. గల్లా జయదేవ్ లాంటి పారిశ్రామికవేత్తలు రాజకీయాలు విరమించుకునే పరిస్థితి. మాచర్ల నియోజకవర్గంలో పోలీసుల వేధింపులు భరించలేక దుర్గారావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్రానికి నేనేం చేశానని అడుగుతున్నా. జగన్ రెడ్డి పుట్టకముందే నేను రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాను. ఆ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారు. నేను వేసిన ఫౌండేషన్ పైనే అందరూ పాలించారు. ప్రజల జీవితాల్లో మేం మార్పు తీసుకువచ్చాం. నాకు మద్దతుగా 80 దేశాల్లో నివసిస్తున్నవారు ముక్తకంఠంతో చెప్పారు.



2లో

## అంతా ఇంతే!



అయితే మనం మరిన్ని సభలు పెట్టాలేమో సార్



# భవిష్యత్ బీఆర్ఎస్‌దే

- రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష
- పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ కించపరిచేలా వ్యవహరించకూడదు
- మేం కేసులు పెట్టి ఉంటే.. సగం మంది కాంగ్రెసోళ్లు జైల్లో ఉండేవారు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

3లో



# వీఆర్వోలపై అధికారులు ఒత్తిడి తగదు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వీఆర్వోలపై అధికారులు ఒత్తిడి చేసి ఇబ్బందులకు గురిచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎం అప్పలనాయుడు. తీవ్రంగా ఖండించారు. ఎందుకంటే అనేక రకమైన విధులతో వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఎప్పుడు ఇబ్బందులు పడుతూనే ఉంటున్నారు. ఎందుకంటే ప్రాధాన్యత పరంగా కాకుండా అన్ని పనులు ఒకేసారి చేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం, దాంతో విఆర్వోలు మానసిక ఇబ్బందులకు గురవటం జరుగుతుందన్నారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థలో నూటికి 90% విధులు విఆర్ఓలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం 30లక్షల పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని దానిలో విఆర్వోలను ప్రభుత్వ ప్రతినిధిగా చేరుస్తూ జీవో నెంబర్ 36 ఇవ్వడం జరిగిందన్నారు. సిసిఎల్ఏ ఉన్నతాధికారులు వెంటనే ఈ ప్రక్రియ 29 నుండి పది రోజుల్లో పూర్తి చేయాలని అప్పటివరకు విఆర్వోలకు ఇతర విధులు చెప్పొద్దని సి సి ఎల్ ఏ ఉన్నత అధికారులు స్పష్టమైన ఆదేశాలిచ్చినా చాలా జిల్లాల్లో రి సర్వేకు సంబంధించి పనులు, ఇతర పనులు చేయాలని లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోవాలని వీఆర్వోలను కొన్ని జిల్లాల్లోచాలా దారుణంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెందుర్తిలో ప్రభుత్వ భూములకు సంబంధించి కొంతమంది భూకబ్జాలకు పాల్పడుతూ ఉంటే అవి కాపాడలేకపోతున్నారని, వీఆర్వోలపై క్రిమినల్ కేసులు పెట్టాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇవ్వడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# జగన్ బాధితులే.. మా ప్రచారకర్తలు



● ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అలాంటి గడ్డకు ఆపరేషన్ చేయాలి ● జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలందరూ బాధితులే ● జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు, అర్జునుడు కాదు, భస్మాసురుడు ● ఓట్లేసిన ప్రజల నెత్తిపైనే చేతులు పెట్టారు ● అన్నా క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదల ప్రతినిధా? ● వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు ● 5 కోట్ల మందీ స్టార్ క్యాంపెయినర్లే ● ఐదేళ్లలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది ● నెల్లూరులో రా.. కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ పాలనలో ఈ రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. ఐదేళ్లలో అందరూ బాధితులే. ప్రజలిచ్చిన అధికారాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేశారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? జగన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ బాధితులే. గల్లా జయదేవ్ లాంటి పారిశ్రామికవేత్తలు రాజకీయాలు విరమించుకునే పరిస్థితి. మాచర్ల నియోజకవర్గంలో పోలీసుల వేధింపులు భరించలేక దుర్గారావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్రానికి నేనేం చేశానని అడుగుతున్నా. జగన్ రెడ్డి పుట్టకముందే నేను రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాను. ఆ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారు. నేను వేసిన ఫౌండేషన్ పైనే అందరూ పాలించారు. ప్రజల జీవితాల్లో మేం మార్పు తీసుకువచ్చాం. నాకు మద్దతుగా 80 దేశాల్లో నివసిస్తున్నవారు ముక్తకంఠంతో చెప్పారు. విభజన తర్వాత అమరావతి, పోలవరం పూర్తికి కృషిచేశాం. అనేక పరిశ్రమలు తీసుకువచ్చాం. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పరిశ్రమలను తరిమేశారు. జగన్ రెడ్డి పాలనలో నేను కూడా బాధితుడినే అని చంద్రబాబు నాయుడు అన్నారు

**రాష్ట్రాన్ని నెం.1 స్థానంలో నిలబెట్టే బాధ్యత టీడీపీది**

ఈ రాష్ట్రాన్ని, తెలుగువారిని ప్రపంచంలో నెం.1 స్థానంలో నిలబెట్టే బాధ్యత తీసుకుంటాం. పేదవారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటాం. ఎన్టీఆర్ కూడా పేదవారి గురించి ఆలోచించారు. మీ అందరి బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. నేడు ఎక్కడ చూసినా విధ్వంసం, తుగ్లక్ విధానాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారు. అందుకే రా కదలి రా అని పిలుపునిచ్చాం. పిల్లల భవిష్యత్ కోసం, 5 కోట్ల ప్రజల కోసమే ఈ పిలుపునిచ్చాం. నాకోసం కాదు. జగన్ రెడ్డి సిద్ధం అని మీటింగ్ పెట్టారు. మీరు సిద్ధమంటే టికెట్లిచ్చిన వైకాపా నేతలందరూ పారిపోతున్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైసీపీ నాయకులకు కూడా రా కదలి రా అని పిలువునిస్తున్నాం. వారికి బాధ్యత గుర్తుచేస్తున్నా.

**జగన్ రెడ్డి పాలనలో చితికిపోయిన రైతులు**

ఏ వర్గం ఆనందంగా లేదు. రైతులందరూ చితికిపోయారు. ధాన్యం కొనే పరిస్థితి లేదు. ధాన్యం కొనుగోళ్లలో కూడా కమీషన్లు. ఆక్వా రంగం కుదేలైంది. ఆక్వా రంగాన్ని బాగు చేసే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుంది. లక్షా 50వేల రుణమాఫీ చేశాం. ఒకేసారి 50వేల మాఫీ చేసిన చరిత్ర టీడీపీది. జగన్ రెడ్డి రైతు భరోసా పేరుతోఇచ్చేది ఏడాదికి రూ.7,500 మాత్రమే. ఐదేళ్లలో రూ.37,500 మాత్రమే ఇస్తున్నారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్వాకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తామన్నారు.

**జగన్ రెడ్డిది భస్మాసుర హస్తం**

జగన్ రెడ్డి అభిమన్యుడు కాదు.. అర్జునుడు కాదు.. భస్మాసురిడివి. ఓట్లేసిన ప్రజల నెత్తిపైనే చేతులు పెట్టారు. జగన్ రెడ్డి చాలా పేదవాడంట? అన్నా క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదవారి ప్రతినిధా? చంద్రన్న కానుకలు, విదేశీ విద్య, రైతుల సబ్సిడీలు తీసేసిన వ్యక్తి జగన్ రెడ్డి. తనకు ఇల్లే లేదంటున్నారు. తాడేపల్లి, బెంగళూరు, పులివెందుల, హైదరాబాద్, రుషికొండలో రూ.500 కోట్ల ప్యాలెస్ లు కట్టుకోలేదా? జగన్ రెడ్డికి ప్యాలెస్ ఉంటే తప్ప పేదవారు గుర్తుకురారు. ఏటా జాబ్ కేలండర్, డీఎస్సీ అని హామీ ఇచ్చి మాట తప్పారు. వాలంటీర్లు, ఫిష్ మార్కెట్లో ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నారు. దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం ఉన్న రాష్ట్రం ఏపీ. టీడీపీ-జనసేన పాలనలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. డీఎస్సీ పెడతాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నెల రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. ఇంటింటికి మరుగుదొడ్లు, ఎల్ ఈడీ బల్బులు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం. నేడు గ్రామాల్లో అంధకారం నెలకొంది. సర్పంచ్ ల అధికారాలకు కోతపెట్టారు. మేం సర్పంచ్ లకు గౌరవమిస్తాం. సొంత బ్రాండ్లతో మద్యం తయారుచేసి ప్రజల రక్తం తాగుతున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. మద్యపాన నిషేధం ఏమైంది? 99 శాతం హామీల అమలు అంటూ అబద్ధాలు చెబుతున్నారు. 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. దిశ చట్టమే లేకుండా గొప్పలు చెప్పుకుంటున్నారు.

**జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ**

బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. టీడీపీ హయాంలో వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేశాం. జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ. అలాంటి గడ్డకు ఆపరేషన్ చేయాలి. ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచేస్తారు. రివర్స్ పాలనకు రివర్స్ గిఫ్ట్ ఇస్తారు. అక్రమాలను ప్రశ్నించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై వేధింపులకు పాల్పడ్డారు. పెట్రోల్ రేట్లు దేశంలోనే అధికంగా ఉన్నాయి. ఆటో నడిపే వ్యక్తి ఏడాదికి రూ.24వేలు పెట్రోల్ కోసం అదనంగా ఖర్చు చేసే పరిస్థితి. పది వేలు రిపేరు ఛార్జీలు. ఫైన్ ల పేరుతో వారిని వేధిస్తున్నారు. ఒక్కో ఆటో కార్మికుడిపై అదనంగా రూ.50వేలు భారం వేసి రూ.10వేలు ఇస్తున్నారు. పది లక్షల మంది ఉంటే 2.60 లక్షల మందికే ఇస్తున్నారు. దోచింది రూ.5వేలు, ఇచ్చింది రూ.260. గ్రీన్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారు. ఇదంతా దోపిడీ కాదా? రవాణ రంగం కుదేలైంది. టీడీపీ పాలనలో క్లీనర్ లారీ ఓనరైతే.. జగన్ రెడ్డి పాలనలో ఓనరు క్లీనరయ్యాడన్నారు.

**పట్టాదారు పాసు పుస్తకంపైనా జగన్ రెడ్డి బొమ్మ**

ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు. పెండింగ్ బిల్లులతో పేదవారిని వంచిస్తున్నారు. మేం మహాప్రస్థానం పెడితే నేడు ద్విచక్ర వాహనాలపై మృతదేహాలను తరలించే పరిస్థితి. కాన్పుల కోసం డోలు కట్టుకుని వెళ్లే పరిస్థితి. టిడ్కో ఇళ్లను పూర్తిచేయకుండా వంచించారు. పట్టాదారు పాసు పుస్తకంపైనా జగన్ రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. సర్వే రాళ్లపైనా వేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి పతనం ప్రారంభమైంది. దేవుడు కూడా కాపాడలేరు. అందుకే స్టార్ క్యాంపెయినర్స్ అంటున్నారు. జగన్ రెడ్డి పాలనలో బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్సే. ఐదు కోట్ల ప్రజలు స్టార్ క్యాంపెయినర్స్ గా మారి జగన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామని శపథం చేయాల్సిన అవసరం ఉంది. అనిల్ కుమార్ యాదవ్ అవినీతిపరుడు. కావలికి పట్టిన చెద ఒకతను ఉన్నాడు. అన్నింటికీ కమీషనే. నల్లపురెడ్డి కనిపించిన ప్రతిదాంట్లో దోచుకుంటున్నాడు. గోవా నుంచి, పాండిచ్చేరి నుంచి మద్యం తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆత్మకూరులో పేరుకే విక్రమ్. మైనింగ్ డీల్స్ చేస్తున్నారు. నన్ను, పవన్ ను తిట్టలేదని కందుకూరు అతనికి టికెట్ లేదంటున్నాడు. బూతులు తిట్టేవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారు. ఎంత ఎక్కువ బూతులు తిడితే అంత పెద్ద టికెట్. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులన్నారు.

# ఏపీలో 21 మంది ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో 21 మంది ఐఏఎస్లను బదిలీ చేస్తూ సీఎస్ జవహర్రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ భారీగా ఐఏఎస్లను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నియామకాల వివరాలివే. శ్రీకాకుళం జిల్లా - మంజీర్ జిలానీ తిరుపతి జిల్లా - లక్ష్మీ షా నంద్యాల జిల్లా - కె.శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా - అభిశక్త్ కిషోర్ పార్వతీపురం మన్యం - బి.ఆర్.అంబేడ్కర్ ( జాయింట్ కలెక్టర్) విపత్తు నిర్వహణ డైరెక్టర్ - ఆర్. కుమార్ నాథ్ జీవీఎంసీ అదనపు కమిషనర్ - విశ్వనాథన్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ - రమణారెడ్డి పురపాలకశాఖ కమిషనర్- బాలాజీరావు శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ - తమీమ్ అన్సారియా పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్- ఇల్లకియా కాకినాడ జాయింట్ కలెక్టర్ - ప్రవీణ్ ఆదిత్య సర్వే సెటిల్మెంట్ అదనపు డైరెక్టర్ - గోవిందరావు ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ - రోణంకి గోపాలకృష్ణ విశాఖపట్నం - మయూర్ అశోక్ విజయనగరం - కె. కార్తిక్ అల్లూరి సీతారామరాజు - భావన నెల్లూరు - ఆదర్శ్ రాజేందరన్ తిరుపతి మున్సిపల్ కమిషనర్ - అదితీ సింగ్ ప్రభుత్వ రంగ సంస్థల విభాగ కార్యదర్శి - రేఖా రాణి ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ - డి. హరిత

# 31న జగన్ క్యాబినెట్ భేటీ..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈ నెల 31వ తేదీన సమావేశం కానుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త పథకాల ఆమోదం కోసం భేటీ అవడం ప్రాధాన్యం సంతరించుకుంది. రైతు భరోసా, సున్నా వడ్డీ, ఇన్ పుట్ సబ్సిడీ, పంట బీమా కలిపి నాలుగు వేల కోట్లు బకాయి అక్టోబర్ నెలల్లో చెల్లిస్తామని ప్రకటించారు. ఇప్పటికీ సున్నా వడ్డీ చెల్లించలేదు. డిసెంబర్ నెలలో ఇస్తామని చెప్పిన పంటల బీమా ఇప్పటివరకు అమలు చేయలేదు. జనవరిలో చెల్లించాల్సిన రైతు భరోసా గురించి జగన్ ప్రభుత్వం మరచిపోయింది.ఎన్నికల ముందు రుణమాఫీ అని కొత్త ఎత్తులు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రైతులకు రుణమాఫీపై చర్చ అని ప్రచారం చేస్తోంది. రుణమాఫీ విధి విధానాలపై కేబినెట్లో కీలక నిర్ణయం అని లీకులు ఇచ్చింది. ఉద్యోగులకు కొత్త పీఆర్సీ వచ్చే లోపు ఐఆర్ అంశం. డీఎస్సీ నోటిఫికేషన్. అసెంబ్లీ సమావేశాలు, జగనన్న కాలనీలు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తదితర అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తారని తెలిసింది.

# కేసీఆర్ ఉద్యమాలు స్ఫూర్తిదాయకం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, కేసీఆర్ స్ఫూర్తితో ఓబీసీ హక్కుల సాధన ఉద్యమం సాగాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కేసీఆర్ లా పట్టుదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కేసీఆర్ ని ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హక్కుల కోసం మధ్య ప్రదేశ్ లో పోరాటాన్ని మొదలుపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని అభిప్రాయపడ్డారు. బీసీ కులగణన చేపట్టాలని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మధ్య ప్రదేశ్ లోని దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన పీడిత్ అధికార్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దతియలో ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం పలికారు. యాత్రను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో కేసీఆర్ ఎప్పుడూ ధైర్యం కోల్పోలేదని, ఎన్ని ఒడిదిడుకులు ఎదురైనా లక్ష్య సాధన కోసం పనిచేసి తెలంగాణ సాధించారని వివరించారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగించి ఉద్యమాన్ని నడిపించారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు సీఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని, ముఖ్యంగా రైతుల కోసం కేసీఆర్ చేసినన్ని కార్యక్రమాలు ఎవరూ చేయలేదని చెప్పారు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు లైన్లు కట్టే పరిస్థితిని పారద్రోలారని గుర్తు చేశారు. రైతులకు పెట్టబడిసాయం చేయడమే కాకుండా పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే యంత్రాంగాన్ని సృష్టించారని తెలిపారు. తెలంగాణను సీఎం కేసీఆర్ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి దాదాపు 30 లక్షల మంది ఉద్యోగాలు కలిగేలా చేశారని గుర్తు చేశారు. కానీ ఝాన్సీ రైల్వే స్టేషన్ ను చూస్తే మధ్య ప్రదేశ్ నుంచి వలసలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందని, పెద్ద పరిశ్రమలు లేని కారణంగా చదువుకున్న పిల్లలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లి పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఇటువంటి పరిస్థితులు మధ్య ప్రదేశ్ లో మారాలని ఆకాంక్షించారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇంకా ఓబీసీ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని, ఎందుంటే ఓబీసీలు ఐక్యంగా లేరు. ఓబీసీలకు, మహిళలకు, ఇతర అణగారిన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన వాటా లేకపోవడం ఆందోళనకరమని అన్నారు.

# ఆయన కోసం టీడీపీ తలుపులు ఎప్పటికీ తెరిచే ఉంటాయి

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో గల్లా జయదేవ్ కు కృతజ్ఞతాభివందనం పేరిట గుంటూరులో సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరయ్యారు. గల్లా జయదేవ్ రాజకీయాలకు తాత్కాలిక విరామం ప్రకటించారని, ఆయనకు టీడీపీ తలువులు ఎప్పటికీ తెరిచే ఉంటాయని లోకేశ్ స్పష్టం చేశారు. వ్యక్తిత్వానికి మారు పేరు జయదేవ్ అని కొనియాడారు. సిద్ధాంతాల కోసం నిలబడే వ్యక్తి నేను. రాజకీయాల నుంచి తప్పుకుంటానే గానీ పార్టీ మారేది లేదు అని జయదేవ్ కరాఖండీగా చెప్పారు. ఇవాళ నిజంగా ఎంతో బాధపడుతున్నా. ఇంత దగ్గరయ్యామే.. ఎందుకు రాజకీయాలకు విరామం ప్రకటిస్తున్నాడు? విచారం కలిగింది. డెఫినెట్ గా జయదేవ్ ను మేం రాజకీయంగా మిస్ అవుతాం. రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనేదానిపై జయదేవ్ మనకు అన్నివేళలా అందుబాటులో ఉంటారు అంటూ లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గల్లా జయదేవ్ మాట్లాడుతూ, తనకు రాజకీయ అవకాశం ఇచ్చిన చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజల గొంతుక వినిపించడానికి రాజకీయాల్లోకి వచ్చానని, కానీ రాజకీయ పరిమితుల వల్ల అటు కేంద్రంతో పోరాడలేకపోతున్నానని, ఇటు వ్యాపార పరిమితుల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపైనా మాటల దాడి చేయలేకపోతున్నానని గల్లా జయదేవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇవేవీ చేయకుండా, వాళ్లు వీళ్లు వాదించుకుంటుంటే చూస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. తనను జైల్లో వేసినా ఫర్వాలేదు కానీ, నోరు మూసుకుని కూర్చోమంటే కూర్చోలేనని స్పష్టం చేశారు. వివాదాలు లేకుండా రాజకీయాలు చేయడం చాలా కష్టమైన పని అని గల్లా జయదేవ్ అభిప్రాయపడ్డారు. పార్ట్ టైమ్ గా వ్యాపారం చేసుకోవచ్చేమో కానీ, పార్ట్ టైమ్ గా రాజకీయాలు చేయలేమన్న విషయం అర్థమైందని అన్నారు. ఎలాంటి పోరాటాలు చేయలేనప్పుడు ప్రజల ముందుకు వచ్చి ఓటు అడగలేనని, పూర్తి స్థాయిలో రాజకీయాలు చేయాలనుకున్నప్పుడే మళ్లీ ప్రజల ముందుకు వస్తానని గల్లా జయదేవ్ స్పష్టం చేశారు.

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా!

● 5ఏళ్లు పట్టించుకోని వైసిపి ఇప్పుడు పట్టాలపేరుతో హడావిడి ● లోకేష్ సమక్షంలో 500కు పైగా కుటుంబాలు టిడిపిలో చేరిక



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలో ఎక్కడ అధికార వైసీపీ కనపడటం లేదు, 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసల పరంపర కొనసాగుతోంది. యువనేత పిలువుతో ఊళ్లకు ఊళ్లు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం వైసిపికి చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ పసువుకండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2019లో అతితక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపోయాక నాలో కసి పెరిగింది, ఓడిపోయినా కూడా 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మంగళగిరిలో అమలు చేస్తున్నాను. గత అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు, ఇన్ని రోజులు పట్టించుకోని వైసిపి నాయకులు ఇప్పుడు ఇళ్లపట్టాలిస్తామని హడావిడి చేస్తున్నారు. 72రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరితోపాటు రాష్ట్రమంతా పసువుమయం కాబోతోంది, అధికారంలోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను కంటికి రెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా ఇచ్చారు.

**టిడిపిలో చేరిన వైసిపి కుటుంబాలు**

పార్టీలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరు కి చెందిన మాజీ ఎంపిటిసి వైసిపి నేత షేక్ హనన్ తో పాటు 50 కుటుంబాలు, నవులూరుకి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రుద శ్రీనివాస రావు తో పాటు 10 కుటుంబాలు, చిర్రావూరు కి చెందిన వైసిపి నేత మక్కపాటి ఏసు ప్రసాద్ తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి పట్టణం 24వ వార్డు కి చెందిన వైసిపి నేత ఉజ్జురి నాగేంద్రం తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి రూరల్ ఆత్మకూరు కి చెందిన వైసిపి నేత తేలు ఫిరోజ్ నాని తో పాటు 50 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు డోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వర రావు తో పాటు 10 కుటుంబాలు, ఉండవల్లి కి చెందిన 30మంది మహిళా వైసిపి కార్యకర్తలు, తాడేపల్లి టౌన్ కి చెందిన 8 వ వార్డు నుండి వైసిపి నేతలు అనుమోలు సాంబయ్య, చింతలపూడి కిలేనమ్మ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 22, 23 వ వార్డుల నుండి వైసిపి నేతలు లాకా తిరుపతయ్య యాదవ్, లాకా కృష్ణ యాదవ్ తో పాటు 70 కుటుంబాలు, మరో 30 ముస్లిం కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 10 వ వార్డు కి చెందిన వైసిపి నేత జెట్టి శివ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 17, 20 వార్డులకు చెందిన వైసిపి నేత మహ్మద్ సలీం తో పాటు 55 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 3వ వార్డు కి చెందిన వైసిపి నేత అన్నూరి జార్జ్, వనమా దిలీప్, ఇసుకపల్లి శ్రీను, మేడికొండ సంతోష్, అన్నూరి వివేక్ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 12 వ వార్డుకి చెందిన వైసిపి నేత రెడ్డి నిర్మల, బాజి తో పాటు 30 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్, జగనన్న పాలనకు ఆకాశం, పాతాళానికి ఉన్నంత తేడా



అనంతవురం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నా పుట్టింటికి వచ్చి రాజకీయం చేస్తున్నా. ఎంతటి త్యాగానికైనా.. పోరాటానికైనా సిద్ధం అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అనంతవురం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైఎస్ఆర్, జగనన్న పాలనకు ఆకాశం, పాతాళానికి ఉన్నంత తేడా ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టును వైఎస్ఆర్ 90శాతం పూర్తి చేశారు. మిగిలిన 10శాతం పూర్తి చేయడానికి జగనన్నకు సాధ్యం కాలేదు. గాలేరు-నగరి ప్రాజెక్టులో మిగిలిన 50శాతం పనులూ పూర్తి చేయలేదు. మరి జగన్.. రాజశేఖర్రెడ్డి వారసుడు ఎలా అవుతారు? మాట తప్పిన జగన్ ప్రజలకు ఏం జవాబు చెబుతారు?వైకాపాను భుజాన వేసుకొని 3,200కి.మీ పాదయాత్ర చేసి పార్టీని నిలబెట్టా. కృతజ్ఞత లేకుండా వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తున్నారు. పులి కడుపున పులే పుడుతుంది. నేను భయపడనుఅని అన్నారు. బీజేపీ పై కూడా షర్మిల విమర్శలు గుప్పించారు. రామమందిరం కట్టిన మోదీ తిరుపతిలో ఇచ్చిన మాట తప్పారని, ఏపీలో మోదీ కేడీగా నిలిచిపోయారని ధ్వజమెత్తారు. బీజేపీకి మద్దతు పలుకుతున్న జగన్ కూడా కేడీనేనని వ్యాఖ్యానించారు.

# బాబు, జగన్‌లు కేడీలే

● మాట నిలబెట్టుకోని మీరు కేడీ కాక మోడీ అవుతారా? ● తిరుపతి, చిత్తూరు జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ● తిరుపతిలో సమావేశంలో పిసిసి చీఫ్ షర్మిల ఫైర్ ● తిరుపతిలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రధాని మోడీని నిలదీత



తిరుపతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆదివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. తిరుపతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇచ్చిన మాటను ఒక్కటి కూడా మోదీ నిలబెట్టుకోలేకపోయారని షర్మిల విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాతో 90 శాతం నిధులు తామే ఇస్తామని నరేంద్ర మోడీ ప్రకటించారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మా పోలవరం ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు అంటే, మరి మీరు కేడీ కాక మోడీ అవుతారా? అని రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్లయినా మాకు ఇంతవరకు రాజధాని లేదు. చంద్రబాబేమో అమరావతి రాజధాని అని, సింగపూర్ చేస్తానని త్రీడీ, సినిమా గ్రాఫిక్స్ చూపించారు. జగనన్న గారేమో మాకు ఒకటి సరిపోదు. మూడు కావాలని మొత్తం గందరగోళం చేశారు. ఆఖరికి మాకు ఒక్క రాజధాని కూడా లేదు. రాష్ట్రంలో ఏ నగరంలోనూ ఒక్క మెట్రో కూడా లేదు. దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా మెట్రో లేదంటే అది ఒక్క ఏపీలోనే. మేం అంత తీసిపోయామా?. మాకు ప్రత్యేక హోదా లేదు, పోలవరం లేదు, రాజధాని లేదు, మా బిడ్డలకు ఉద్యోగాలు లేవు, మా రైతులకు భరోసా లేదు. మరి మాకు ఏం మిగిల్చారు. మీరు సమస్తం దోచుకుంటే మరి మీరు కేడీ కాక మోడీ ఎలా అవుతారు? అంటూ షర్మిల ధ్వజమెత్తారు. ఇదే తిరుపతి నగరంలో నిలబడినరేంద్ర మోడీ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ఏమైంది మోడీ గారూ అని అడుగుతున్నాం. మాట నిలబెట్టుకోని మీరు మోడీ అవుతారా? కేడీ అవుతారా? అని నిలదీశారు.

మాట నిలబెట్టుకోని మీరు కేడీనే అవుతారు... ఏపీ ప్రజలకు మోడీ చేసింది పాపం, అన్యాయం..బీజేపీ కేడీల పార్టీ. ఆ కేడీ పార్టీకి మద్దతు తెలిపిన బాబు, జగనన్న కూడా కేడీలే అవుతారని షర్మిల వ్యాఖ్యానించారు.



## నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్‌లో నిర్మాణ రంగం చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైదరాబాద్లోని హైటెక్స్‌లో 31వ బిల్డర్స్ అసోసియేషన్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిర్మాణ రంగంలో గతంలో ఉన్న పెద్ద కంపెనీలు ఇప్పుడు కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిమ్మల్ని కాంట్రాక్టర్లుగా చూడట్లేదని, వెల్త్ క్రియేటర్లుగా చూస్తున్నామని చెప్పారు.

నిర్మాణ రంగానికి అన్ని విధాల సహకరిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## రేషన్‌కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్

### ఈ-కేవైసీ గడువు పొడగింపు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ పూర్తి చేయనివారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు తేదీని పొడగిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. ఫిబ్రవరి చివరి వరకు ఈ-కేవైసీకి అవకాశం ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ నెల 31తో గడువు ముగియనుండడంతో రేషన్ షాపులకు రేషన్‌కార్డుదారులు పోటెత్తుతున్నారు. చాలా చోట్ల భారీ లైన్లు కనిపిస్తున్నాయి. రద్దీ నియంత్రణలో భాగంగా ప్రభుత్వం గడువు తేదీని పెంచింది. కాగా రాష్ట్రంలో ఇప్పటివరకు 75 శాతం మంది రేషన్‌కార్డు దారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నట్టు తెలుస్తోంది.

# అందరి హృదయాల్లో రాముడు

**● మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ ● భారత రాజ్యాంగంలో సీతారామలక్ష్మణుల చిత్రాలకు ప్రాధాన్యం**

న్యూఢిల్లీ... అందరి మాటల్లో రాముడు - అందరి హృాఎదయాల్లో రాముడు.. మన్ కీ బాత్ లో ప్రధాని.. భారత రాజ్యాంగలోని పార్ట్-3 ప్రారంభంలో రాజ్యాంగ నిర్మాతలు సీతారామలక్ష్మణుల చిత్రాలకు స్థలాన్ని కేటాయించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన్ కీ బాత్ 109వ ఎడిషన్ సందర్భంగా అమృాఎతోత్సవ కాలంలో మనమందరం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని చెప్పారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు సైతం కూడా 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందని హర్షం వ్యక్తం చేశారు. తీవ్ర మేధోమథనం తర్వాతే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, మూడో భాగంలో పౌరుల ప్రాథమిక హక్కులను వివరించారని తెలిపారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశంలోని కోట్లాది మంది ప్రజలు వసుధైక కుటుంబం అనే భావనను చాటారని కొనియాడారు. అందరి మాటల్లో రాముడు - అందరి హృాఎదయాల్లో రాముడు ఉన్నాడని ప్రధాని వ్యాఖ్యానించారు. జనవరి 22న దేశం మొత్తం రామజ్యోతి వెలిగించి, దీపావళిని జరుపుకుందని అన్నారు. రాముడి పాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తినిచ్చిందన్న



ప్రధాని..అందుకే జనవరి 22న అయోధ్యలో లార్డ్ టు ది నేషన్-రామ్ టు ది నేషన్ పై మాట్లాడినట్లు పేర్కొన్నారు. రిపబ్లిక్ డే పరేడ్ అద్భుతంగా ఉంది. మొత్తం 20 కవాతు కాంటెంజెంట్స్లో 11 మంది మహిళా కంటెంజెంట్లు, టేబుల్లాక్స్లో అందరు కళాకారులు కూడా మహిళలే ఉన్నారు. 1500 మంది సాంస్కృాఎతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. శంఖం, నాదస్వరం వంటి భారతీయ సంగీత వాయిద్యాలనూ వాయించారు. దేశంలోని మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతాలు సృాఎష్టిస్తున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వారు మరింత ప్రగతి సాధిస్తున్నారు. పెద్ద పెద్ద ఈవెంట్లలో మహిళా అథ్లెట్లు పాల్గొని దేశానికి అవార్డులు సాధించారు. ఈసారి 13 మంది మహిళా అథ్లెట్లకు అర్జున అవార్డుతో సత్కరించాం. అన్నారు ప్రధాని నరేంద్ర మోడి అట్టడుగు వర్గాలతో మమేకమై సమాజంలో మార్పు తీసుకురావడానికి కృాఎషి చేసిన అనేక మందికి పద్మ అవార్డులు లభించాయని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పద్మ అవార్డులు ప్రజల అవార్డులుగా మారాయన్న ప్రధాని.. ఈ అవార్డుల ప్రదాన విధానంలో చాలా మార్పులు వచ్చాయని వెల్లడించారు. ఆయుర్వేదం, సిద్ధ, యూనాని పద్ధతుల ద్వారా దేశవిదేశాలకూ చికిత్స అందించే స్థాయికి ఎదిగామని ప్రశంసించారు.

## తమిళనాట సరికొత్త రాజకీయ పార్టీ?

**● విజయ్ మక్కల్ ఇయ్యక్కం ఆరంభిస్తున్న నటుడు విజయ్!**

**● అభిమాన సంఘాన్నే రాజకీయ పార్టీగా మార్పు**



ప్యారీస్(చెన్నై): తమిళ హీరో విజయ్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటివరకు వున్న విజయ్ మక్కల్ ఇయ్యక్కం అభిమాన సంఘాన్నే ఆయన రాజకీయ పార్టీగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రాజకీయ పార్టీ గుర్తింపునకు కేంద్ర ఎన్నికల సంఘం కోసం దరఖాస్తు చేయనున్నట్టు సమాచారం. గురువారం స్థానిక పనైయూరులో విజయ్ మక్కల్ ఇయ్యక్కం ప్రధాన కార్యాలయంలో ముఖ్య నిర్వాహకుల సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఇంకా పేరు పెట్టని రాజకీయ పార్టీకి విజయ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో మక్కల్ ఇయ్యక్కం పోటీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే విజయ్ తన అభిమాన సంఘాన్ని మక్కల్ ఇయ్యక్కంగా మార్చి పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెల్సిందే.

తమిళ రాజకీయాల్లో విజయ్ ప్రవేశిస్తారని, సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నప్పటికీ దీనిపై విజయ్ మాత్రం ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ్ మక్కల్ ఇయ్యక్కంకు చెందిన నేతలు పలు ప్రాంతాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి విజయం సాధించారు. తమిళనాడులో ఉన్న పలు రాజకీయ పార్టీల తరహాలోనే విజయ్ ప్రారంభించనున్న పార్టీలో కూడా తమిళనాడు అనే పేరు ఉంటుందని, భారత ఎన్నికల సంఘం పార్టీ పేరు రిజిస్ట్రేషన్ అయ్యాక పార్లమెంట్ ఎన్నికల పనులను విజయ్ అధికారికంగా నిర్వాహకులకు అప్పగిస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.



### 9వ సారి బిహార్ సీఎంగా

# నితీశ్ కుమార్ ప్రమాణం

**● ఉదయం రాజీనామా.. మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం ● ఇండియా కూటమి నుంచి వైదొలిగినట్టు ప్రకటన ● ఎన్డీయేలో చేరుతున్నట్టు స్పష్టీకరణ ● ప్రస్తుత పరిస్థితుల వల్లే బిజేపి మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటు ● నితీష్‌తో సహా మరి ముగ్గురు మంత్రుల ప్రమాణం**

పట్నా: ఎట్టకేలకు బీజేపీ మద్దతుతో తిరిగి ఎన్డీయేలోకి చేరిన నితీశ్ కుమార్ 9వ సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్తో 18 నెలల పాలనకు ముగింపు పలికిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆయన మహా ఘటబంధన్ కూటమి నుంచి వైదొలగి బీజేపీలో చేరారు. దీంతో ఆర్జేడీతో జేడీయూ బంధం తెగిపోయింది . బీజేపీకి రెండు డిప్యూటీ సీఎం పదవులు , స్పీకర్ పదవిని కేటాయిస్తారని తెలుస్తోంది.. జెడియు శాసనసభ పక్ష సమావేశంలో తన రాజీనామా నిర్ణయాన్ని ఎమ్మెల్యేల ముందు చెప్పిన సిఎం నితీష్ కుమార్ యాదవ్. అపై గవర్నర్ను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. దీంతో బిహార్లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న హైడ్రామాకు తెరపడింది. ఉత్కంఠల నడుమ జేడీయూ అధినేత నితీశ్కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్కు చెందిన ఆర్జేడీ, కాంగ్రెస్తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్కు గుడ్బై చెప్పిన నితీశ్కుమార్.. మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్భవన్లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. నితీశ్తో పాటు మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకరం చేశారు. జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఇద్దరు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌదరి, విజయేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకరం చేశారు. డిప్యూటీ సీఎంలుగా బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి, విజయ్కుమార్ సిన్హా, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నేతలు ప్రమానస్వీకారం చేసారు. అంతకు ముందు తన అధికారిక నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమైన పరిస్థితిని వివరించారు.

తదుపరి రాజ్ భవన్కు జేడీ(యూ) సీనియర్ మంత్రి బిజేంద్ర యాదవ్ తో సాటు చేరుకుని గవర్నర్కి రాజీనామా సమర్పించిన అనంతరం నితీశ్ కుమార్ మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. నేను సీఎం పదవికి రాజీనామా చేశాను. ప్రస్తుత ప్రభుత్వాన్ని రద్దు చేయాలని గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ని కోరాను. అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే ఈ నిర్ణయానికి వచ్చాం. ఈ రోజుతో ఇండియా కూటమితో తెగదింపులు చేసుకుంటున్నా. రాష్ట్రంలో కొత్త కూటమితో ముందుకు వస్తాం అని అన్నారు.

## సీఎంను కలిసిన సినీ ప్రముఖులు

**● అభినందించిన దిల్ రాజు, దామోదర ప్రసాద్, వై వి ఎస్ చౌదరి,బాపినీడు**





తెలుగు బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా సినీ ప్రముఖులు ఆదివారం కలుసుకున్నారు. కొత్త ప్రభుత్వాన్ని మరియు సీఎం గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డిని వారు అభినందించారు.సీఎంను కలిసిన వారిలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్, కౌన్సిల్ సెక్రెటరీ వైవీఎస్ చౌదరి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారాయణ, సెక్రటరీ కె.అనుపమ రెడ్డి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రెటరీ టీఎస్ఎన్ దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిషోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ తదితరులు ఉన్నారు.



### ముమ్మరంగా కసరత్తు

# కొలిక్కి వస్తున్న ప్రక్రియ

**● ముఖ్యమంత్రి దృఢ సంకల్పం ● తప్పిదాలను లోతుగా అధ్యయనం చేస్తున్న హై లెవెల్ కమిటీ ● ఫిబ్రవరి మొదటి వారంలో మరోసారి భేటీ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన అంశాల్లో ఒకటి ధరణి పోర్టల్ లో సమూల మార్పులు తెచ్చే దిశగా యుద్ధ ప్రాతిపదికన కొసదత్తు జరుగుతోంది. ఈ విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. వాస్తవానికి ధరణి అవసరం ఎన్నికల సమయంలో ప్రచార అస్త్రంగా మారింది. రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించడానికి భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ప్లాట్ఫామ్ ఇది. దీనిపై సుదీర్ఘకాలంగా పెద్ద వివాదం నడుస్తూ వస్తోంది. ధరణి పోర్టల్ వల్ల ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, భూములు ఉన్న రైతులు తమ పేర్లను ఇందులో రిజిస్టర్ చేయించుకోలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వస్తే దీన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల ప్రచారంలో సమయంలో ప్రకటించారు రేవంత్ రెడ్డి. ప్రజావాణిలో సైతం దీనికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ధరణి పోర్టల్ పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టి సారించారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్పై అందిన సమస్యలను క్రోడీకరించి వాటిని సత్వరంగా పరిష్కారించాలని రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. దీనికోసం అయిదుమంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఇందులో ఎం కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రేమండ్ పీటర్, అడ్వొకేట్ సునీల్, పదవీ విరమణ చేసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బీ మధుసూదన్, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ).. సభ్యులుగా ఉన్నారు. రంగారెడ్డి, సిద్దిపేట్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో ఈ కమిటీ సమావేశమైంది. అటవీ, వ్యవసాయం, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. ధరణి పోర్టల్ నిర్వహణ, భూములపై ఇప్పటివరకు జరిగిన విచారణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంది. అటవీ, వ్యవసాయం, పోడు భూములపై చర్చించారు. ఈ కమిటీ ఫిబ్రవరి నెల 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మరోసారి సమావేశం కానుంది. ఈ సారి రెవెన్యూ (దేవాదాయం), వక్ఫ్, సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగాలకు చెందిన అధికారులు ఇందులో పాల్గొంటారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్లో పొందుపరిచిన భూముల వివరాలను కమిటీకి అందజేస్తారు. వాస్తవానికి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని పూర్తిగా ఎత్తివేయాలని సంకల్పించారు. అయితే ధరణిలో ఉన్న సాంకేతిక కారణాలవల్ల అప్పటికప్పుడు రేవంత్ రెడ్డి సాహసం చేయలేకపోయారు. లక్షలాదిమంది రైతుల జీవితాలతో ముడిపడి ఉన్న ధరణి పోర్టల్ కు సంబంధించి సీఎం ఆచితూచి అడుగులు వేస్తున్నారు.

## విద్యాశాఖా మంత్రిగా కోదండరాం?

**● ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇస్తున్న ప్రభుత్వం**

**● ప్రజల మనసు చూరగొనేలా సీఎం రేవంత్ నిర్ణయాలు**

**● పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలన్నదే రేవంత్ లక్ష్యం**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, విద్యావేత్త, మేధావి.. ప్రొఫెసర్ కొదండరాంకు కీలక పదవి దక్కుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఆయన కీలకం కానున్నారని.. వార్తలు హల్చల్ చేస్తున్నాయి. అయితే.. దీనిలో నిజమెంత? అనేది ఆసక్తిగా మారింది. తెలంగాణ ఉద్యమంలో కీలకరోల్ పోషించిన కోదండరాం.. కేసీఆర్ హయాంలో కొంత ఇబ్బందులకు గురయ్యారు. రాజకీయంగా కూడా.. ఆయన దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. పోటీకి దూరంగా ఉండి.. ప్రచారంలో పాల్గొన్నారు. మేధావులనుఏకం చేసి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేశారు. ఈ క్రమంలో అప్పట్లో ఆయనకు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. దీనిని ఇటీవల సాకారం చేశారు. గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలుంటే.. వాటిలో ఒకటి కోదండరాంకు కేటాయించారు. ఇంత వరకు ఓకే. అయితే.. ఇప్పుడు మంత్రివర్గంలో కీలక స్థానాలు ఖాళీలు ఉండడంతో విద్యాశాఖకు ఆయనను మంత్రిని చేసే అవకాశం పరిశీలనలో ఉన్న మాట నిజమే. విద్యావేత్తగా, గురువుగా కోదండరాం ప్రఖ్యాతి చెందారు. పైగా మేధావి వర్గంలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖను ఆయనకు అప్పగించడంద్వారా.. అన్ని వర్గాల నుంచి మన్ననలు పొందే అవకాశం ఉంటుందని సీఎం రేవంతడ్డి భావించి ఉంటారు. అందుకే ఆయనను నేరుగా ఎమ్మెల్సీ నుంచి మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కసరత్తు చేస్తున్నారని, పార్టీ అధిష్టానం ఓకే చెబితే.. కోదండరాంను మంత్రి వర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లోనూ తన సత్తా చాటాలని చూస్తున్న రేవంతడ్డి.. ప్రజల మనసులు చూరగొనేందుకు ఇప్పటికే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇక, ఇప్పుడు.. మేధావిగా పేరున్న కోదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం.. అనంతరం.. మంత్రి పదవి ఇచ్చే ప్రయత్నం చేయడం ద్వారా ఉద్యమ నాయకులకు పార్టీ గుర్తింపు ఇస్తోందన్న వాదనను బలంగా ప్రజలోకి తీసుకువెళ్లి తద్వారా పార్లమెంటు ఎన్నికల్లోనూ లబ్ధి పొందే వ్యూహం ఉందని అంచనా వేస్తున్నారు.

# భవిష్యత్ బీఆర్ఎస్‌దే

**● రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష ● పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ కించపరిచేలా వ్యవహరించకూడదు ● మేం కేసులు పెట్టి ఉంటే.. సగం మంది కాంగ్రెసోళ్లు జైల్లో ఉండేవారు ● ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరిస్తున్నారని హరీశ్రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్రావు పాల్గొని ప్రసంగించారు. జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్రావు గుర్తు చేశారు. ఆరు నెలల దాటితే ఇక్కడ స్థానిక ఎన్నికలు వస్తాయని, అప్పుడు ప్రజలు మనల్ని వెతుక్కుని ఓటు వేస్తారని హరీశ్రావు తెలిపారు. ఉచిత కరెంట్ రావడం లేదు. మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి. కరెంట్ మోటార్లను రిపేర్ చేసే వ్యాపారం పెరిగింది. జనరేటర్ల వ్యాపారం పెరిగింది. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదే. కాంగ్రెస్ ప్రచారంలో అబద్ధాలు, పాలనలో అసమర్థత కనిపిస్తున్నాయి. పాలించడం చేతగాక ప్రతిపక్షాలను వేధిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతుంటే అసహనంతో దాడులు చేస్తున్నారు. కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. మేం కేసులు పెట్టివుంటే సగం మంది కాంగ్రెస్ వాళ్లు జైళ్లలో ఉండేవారు అని హరీశ్రావు పేర్కొన్నారు.

రైతుబంధు రూ. 15 వేలకు పెంచలేదు.. పదివేలు కూడా సరిగ్గా రావడం లేదు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయలేదు. పింఛన్ రూ. 4 వేలు పెరగలేదు. వడ్లకు బోనస్ పెరగలేదు. అక్కాచెల్లెళ్లకు రూ. 2500 రాలేదు. అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా పింఛన్ పెంచలేదు. పింఛన్ పెంచడానికి ఏ ప్రక్రియ కూడా అవసరం లేకపోయినా ఎందుకు పెంచడం లేదు? వంద రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేయకుండా పార్లమెంటు ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఓటు వేయరు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని హరీశ్రావు డిమాండ్ చేశారు. మేం ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలుచేశాం.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి రైతుల కాళ్ళు కడిగాం అని హరీశ్రావు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీళ్లు, 11 లక్షలమంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, రైతు బంధు హామీలను ఎన్నికల్లో ఇవ్వకపోయినా అమలు చేశాం. కరోనా కష్ట సమయంలో సైతం ప్రభుత్వం దగ్గర పైసల్లేకపోయినా బిల్లులు, ఎమ్మెల్యల జీతాలు ఆపి రైతుంబంధు ఇచ్చాం. ఇప్పుడు ఏ సమస్యా లేకపోయినా కాంగ్రెస్ ఎందుకు ఇవ్వడం లేదు? రేవంత్ పాలనను కేసీఆర్ పాలనతో పోల్చి చర్చలు పెట్టండి. కాంగ్రెస్ దళితబంధు పక్కన పెట్టింది. గొల్లకుర్మలకు గొర్రెలు ఇవ్వడం లేదు. రూ. 2 లక్షల సాయం కూడా అందలేదు. కేసీఆర్ ప్రారంభించిన పనులను అడ్డుకుంటున్నారు. వచ్చిన నిధులను వెనక్కి పంపుతున్నారు. ఇదేనా అభివృద్ధి? అని హరీశ్రావు నిలదీశారు. భవిష్యత్ మనదే.. పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్లో భారీగా ఓట్లు వేయిద్దాం అని హరీశ్రావు పిలుపునిచ్చారు.

## నర్సింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్‌లో భాగంగా జపాన్‌లో పనిచేసేందుకు అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బందికి శిక్షణతోపాటు ఉద్యోగాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మైత్రిప్రియ తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలశాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకు జపాన్‌లోని ప్రముఖ ఆస్పత్రులకు ఇప్పటివరకు రెండు బ్యాచ్‌ల్లో 31 మంది నర్సులను పంపించినట్లు చెప్పారు. ప్రస్తుతం 3వ బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. దీంతోపాటు తర్వాత బ్యాచ్‌ల అభ్యర్థుల ఎంపిక కోసం ఈనెల 29న శివం రోడ్డులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్(ఎన్‌వీసటీఐ)లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8919047600, 6302292450 నంబర్లలో సంప్రదించాలని ఆమె వెల్లడించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 29 జనవరి 2024

suryaeditpage@gmail.com

## పల్లె పడుచు



మల్లెలాంటి స్వచ్ఛమైన నవ్వులతో...
తెల్లనైన పాల వంటి మనస్సుతో...
పచ్చనైన పల్లెవంటి అందముతో...
మచ్చలేని చందమామ బంధముతో...

ముద్దులొలుకు ముద్దబంతి పువ్వులతో...
హద్దే లేని ఆనందాల గువ్వలతో...
ముద్ద మందారపు ఎర్రని బుగ్గలతో...
పొద్దు పొడుపు ముంగిళ్ల ముగ్గులతో...

హరివిల్లు వర్ణాల సోయగాలతో...
విరిజల్లు సుమాల సౌరభాలతో...
పుట్టింట పున్నమి వెన్నెల దరహాసంతో ..
మెట్టి ట మృదు మధుర పరిహాసంతో...
గలగల పారే గోదావరి పరుగులతో...

వడి వడి సాగే కృష్ణ వేణి నురుగులతో...
నింగినంటేలా ఎగసే ఉత్తుంగ
తరంగాలతో...
నేలపొంగి ఆడింది సీతాకోక చిలుకల
వయ్యారాలతో ...

**గుండాల నరేంద్ర బాబు**
**9493235992**

## దారిద్ర్యం సాక్షిగా..!!



కొన్ని బాల్యాలంతే
అమ్మ ప్రేమకు దూరంగా
నాన్న అడుగులకు ఆవలగా
ఒంటరితనాల గూటిలో
కాలం కనిపారేసినట్టు
తలరాత పనిగట్టుకుని విసిరేసినట్టు
పుట్టి పెరుగుతూనే వుంటాయి...!!

ఆకలి శత్రువు
పేగుల్ని మెలిపెట్టినప్పుడల్లా
ఓపిక లేని ఆ శరీరం
పసితనాల వాసన విడువక ముందే
గుప్పెడు మెతుకుల కోసం
ఆ లేత అడుగులు
రాటుదేలినట్టు కదులుతుంటాయ్...!!

కటిక దరిద్రం
కంటి మీద కునుకు రానీయకుంటే
ఒంటిమీది బట్టలు మాత్రం
మట్టి పరిమళాన్ని
దట్టంగా పులుమేసుకుని
అమ్మ ఒడిలా అనిపిస్తోంది..!!

గుండెల్ని పిండేసే దారిద్ర్యం
కొండల్ని పిండి చేసే తెగువ
రెండూ నేర్పుతున్న ఆ బాల్యం
కారు అద్దాలు దించితే
ఎక్కడ కందిపోతామోననే
నేటి సమాజాన్ని
సమ్మెటతో కొట్టి మరీ అడుగుతోంది
మేమూ మనుషులమేనని
కాసింత ప్రేమైనా పంచమని...!!

**యు.ఎల్.ఎన్.సింహా**
**7702280542**

## తెలుగు భాష ఘన చరిత్ర




వాగ్దేవతల వర్ణమాలలోని
యాబదారు అక్షరాల సౌష్టవం
ఇంపుసొంపారు నుడికారం
యాసప్రాసల చమత్కారం
అజంతపదముల అలంకృతం
తెలుగుభాషా సొగసు సోయగాలు
అన్యభాషలందు కానరాని నిసర్గ
మనోహరాలు..

జనపద పదవాఙ్మయం
పరిమళభరిత పద్య సౌరభం
అలరించు అవధాన ప్రక్రియం
ఛందస్సులోని అందం
ఆంధ్ర భాషా భూషణాలు
రసజ్ఞుల మది మదిని దోచే
రసజ్ఞ మనోజ్ఞాలు..

ఆదికవి ఆంధ్రభారతంలో రసధారై
రాయలవారి భువనవిజయంలో
జిలుగువెలుగై
దేశ భాషలందు లెస్సయై
క్షేత్రయ్య పదాలలో రాగరంజితమై

త్యాగయ్య సంగీతంలో జీవసంపుటై
పలుకు పలుకున జీవననాదమై
నిత్య చైతన్యమై నిలిచింది తెలుగు!

మధుర మధురమగు భాష మన అమ్మ భాష
తరతరాల ఘన చరితగల భాష మన
మాతృభాష
భావితరాలకు భద్రంగా అందించాల్సిన భాష
భవ్యమైన, దివ్యమైన మన తెలుగు భాష..!!

**పి.వి.ప్రసాద్, 9440176824**

## తలదించుకోకు...



జీవితం
మనిషిని నెడుతుంటది అంధకారంలో
నిలబెడుతుంది దిక్కుతోచని స్థితిలో
మెదడు ఉండిపోతుంది అచేతనావస్థలో

కఠిన పరిస్థితి లో
ఘోరంగా ఓడిన స్థితిలో
ముఖాన్ని నేరస్థునిలా కప్పుకోకు
అపరాధిలా తలదించుకోకు
కష్టాలకడలిలో సహనం వహించు
చిరునవ్వుతో ముందుకు సాగు

మేఘాల మాటున చిక్కిన చంద్రుడు
వెన్నెల వెలుగులు కురిపించక మానడు
తారకలు చమక్కుమని
ప్రకాశించడం ఆపవు
అంధకారం అలుముకున్న చీకటి రాత్రి
అయితేనేమి
హృదయంలో జ్యోతిని వెలిగించు

జీవితం చాలా అల్పం
జీవితం చాలా తాత్కాలికం
ఏ క్షణమైనా ముగిసిపోతుంది
మన పాత్ర జీవితపు తెరపైన
కనుమరుగౌతుంది
ప్రతి నిమిషము సంతోషించు
ఎదుటివారిని సంతోషంగా ఉంచు
జీవితం ఒక మలుపులో ఆగదు
ఒక్కొక్క మజిలి దాటుకుంటూ
ముందుకు వెళ్తుంది
ఆగిన ప్రతిచోట
నిస్తేజంగా మారిపోకు
శక్తి తెచ్చుకొని ముందుకు
సాగుతూఉండు
స్థూలంగా జీవితపాఠమిదే
సత్యాల సారమిదే

**అరుణ డేనియల్, 9000606889**

# భారతీయ నాగరికత, సంస్కృతి, సంప్రదాయం హిమవదున్నతం, నిత్యనూతనం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

'యుగయుగాలుగా ఋషులు దర్శించిన వేదాన్ని వేదవ్యాస మహానుభావుడు సంహితలుగా చేశాడు. వాటిని నాలుగు భాగాలుగా ఏర్పాటుచేసి విభజించాడు. వ్యాసుడు అలా కూర్చిన తరువాత మంత్రద్రష్టలు లేరు. వ్యాసభగవానుడు వేదానికి ఒక పాదం ఏర్పరచాడు. అలా ఏర్పాటు చేసినది మాత్రమే వేదం. ఇందులో చేరనిది వేదం కానే కాదు. మనకు వేదం అని తెలిసింది 'వేదం సంహిత.' వీటి కూర్పరి వేదవ్యాస మహర్షి. ఆ విధంగా వేదాన్ని నాలుగు విధాలుగా విభజించడాన్ని వేదచతుష్టయి అంటారు. వేదచతుష్టయి వేదాల విషయ నిర్ణయం చేస్తుంది. వాటిలో, "ఋగ్వేద సంహిత" దేవతల గుణగణాలను స్తుతిస్తుంది. "యజుర్వేద సంహిత" వివిధ యజ్ఞాలను నిర్దేశిస్తుంది. "సామవేద సంహిత" దేవతలను ప్రసన్నులను చేయడానికి గానవిధిని నిర్ణయిస్తుంది. "అథర్వవేదం సంహిత" బ్రహ్మజ్ఞానం సహితంగా అనేకానేక లౌకిక విషయాలను వివరిస్తుంది. వేదత్రయి అని మరొక విభజన కూడా ఉన్నది. ఇది పద్య, గద్య, గేయ విభజన. వేదాలు పద్యంలో దర్శించినవీ, గద్యంలో దర్శించినవీ, గేయంలో దర్శించినవీ, ఉన్నాయి. ఇది ఛందో విభజన.'

వేదాన్ని దర్శించడానికి వేద దృష్టి కావాలికాని, హ్రస్వదృష్టి, అన్య దృష్టి చాలవు. పరిమిత దృష్టితో అపరిమిత వేదాన్ని దర్శించడం కువ్యాఖ్యానం అవుతుంది. భారత వేదాన్ని భారత కొలమానంలో కొలవాలి. పాశ్చాత్య కొలమానాలు అందుకు పనికిరావు. దురదృష్టవశాత్తు వేదత్రయి అంటే, వేదాలు మూడేనని మనను నమ్మించారు పాశ్చాత్యులు. భాగవతంలో "వేదమేకంచతుర్విధం" అని చెప్పబడింది. కాబట్టి మన ప్రమాణాలే ఆధారం. వేద సంహితలు నిర్ద్వందంగా నాలుగేన్నాయి. అవే, "ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేద" సంహితలు. యజుర్వేద సంహితలు తిరిగి రెండు భాగాలు. "శుక్ల యజుర్వేద సంహిత, కృష్ణ యజుర్వేద సంహిత." వేదం "బ్రహ్మ, ఆత్మ, బ్రహ్మ ఆత్మల ఏకత్వం" అనే మూడు విషయాలను ప్రతిపాదిస్తుంది.'

'వేదాన్ని అర్థం చేసుకోవడానికి మహర్షులు ఒక నిర్దిష్ట పద్ధతి ఏర్పరిచారు. అవి "శిక్ష, వ్యాకరణం, నిఘంటు, ఛందస్సు, జ్యోతిషం, శిల్పం" అనే ఆరు వేదాంగాలుబీ "గాంధర్వవేదం, ఆయుర్వేదం, ధనుర్వేదం, అర్థవేదం" అనే నాలుగు ఉపవేదాలు. వేదార్థాన్ని గ్రహించడానికి ఉపనిషత్తులు, కణాదుని వైశేషికం, గౌతముని న్యాయం, కపిలుని సాంఖ్యం, పతంజలి యోగం, జైమిని పూర్వ మీమాంస, బాదనారాయణుని ఉత్తర మీమాంస ఉపకరిస్తాయి. వేదవాక్కును అర్థం చేసుకోవడానికి ఐదు దిశలు ఉన్నాయి. అన్నమయం (ఇది భౌతికం), ప్రాణమయం (ఇది దృష్టి గోచరం), మనోమయం (ఇది మనసును గ్రహించడం), జ్ఞానమయం (ఇది బుద్ధిని గ్రహించడం), ఆనందమయం (ఇది వేదంలో లీనం కావడం). జీవిత పరమావధి ఆనందమే. ఆనందోబ్రహ్మ'.

'వేదానికి శ్రుతి అని పేరు కూడా ఉన్నది. శ్రుతి అంటే చెవిన పడింది, విన్నది అని అర్థం. వేదం అపౌరుషేయం. అలా అంటే అది మానవుడు చెప్పింది కాదని అర్థం. వేదం మానవుడి కన్నా అతీతమైంది. వాస్తవంగా వేదం మానవ శక్తిని మించినది. అందుకోసం అపౌరుషేయం అనే వాస్తవ సత్యాన్ని వచించారు మహర్షులు. అపౌరుషేయం అనే స్ఫూర్తితోనే అన్య మతాల వారు తమ గ్రంథాలను భగవంతుడే వచించాడు అని చెప్పారు. భగవంతుడు పరాత్పరుడు. జగత్పిత. ఒక్కొక్క మతానికి ఒక్కొక్క ప్రవక్త కావచ్చు. కాని వేరువేరు మతాలకు వేరువేరు భగవంతులు లేరు. ఉండరు. ఉండకూడదు. మానవాళిది ఒకే అదితి భూమి. ఒకే ఆకాశం. ఒకే భగవంతుడు. పరాత్పరుడు, ఈశ్వరుడు, మానవ జాతి సహితంగా సమస్త ప్రాణిజాలానికి అతడే సృష్టికర్త. తల్లి, తండ్రి అన్నీ ఆయనే. అలాంటి పరాత్పరుడు ఒక మతాన్ని నమ్మిన వారి పాపాలు మాత్రమే దూరం చేయడు. వారికి మాత్రమే మోక్షం ఇస్తానని అనడు. అది సత్యానికి దూరం. అసత్యం అవుతుంది.'

'భగవంతుడు సత్య స్వరూపుడు. పరాత్పరునికి అసత్యం అనంత దూరపుది. అంటే ప్రవక్తలు చెప్పి భగవంతుడు చెప్పాడు అన్నారు!! వేదం చెప్పిన అపౌరుషేయం మాత్రమే సత్యం. భగవంతుడు ఒక విశ్వాసపు వారిని మాత్రమే ఉద్ధరిస్తాడనడం బూటకం. అపౌరుషేయం సహేతుకం. మిగతావి నిర్హేతుకాలు! వేదంలో ప్రతిసూక్తి ద్రష్ట పేరు ఋషిగా చెప్పబడింది. అతడు వేదసూక్తపు కర్త కాదు. ద్రష్ట స్మర్త మాత్రమే! అతడు సూక్తాన్ని



విన్నాడు. విన్నది కాబట్టి శ్రుతి అయింది. విని దాన్ని అక్షరబద్ధం చేశాడు. వేదం పుట్టిన్నాడే అక్షరం ఉంది. అంతేకాదు శాస్త్రీయమూ, పరిపుష్టమూ, అయిన సంస్కృత భాష ఉంది. ఛందస్సు ఉంది. ఎంతటి నాగరిక జాతి అవుతే సంస్కృతం వంటి భాష ఆవిర్భవించాలి? ఎంతటి సంస్కారం గల జాతి అవుతే సకల ప్రాణులూ సుఖించాలి (సర్వేపిసుఖినస్సంతు) అని నినదించాలి? అన్ని పురాతన నాగరికతలు నశించి పోయాయి. కాని భారత నాగరికత, సంస్కృతి, సంప్రదాయం ఇంకా నిత్యనూతనంగా వెలుగొందుతున్నది. అదీ 1200 సంవత్సరాల పరాయి పాలన తరువాత! ఎంత మహాత్తమమైనదండీ మన దేశం, మన జాతి, మన సభ్యత, మన సంస్కారం, మన సాహిత్యం, మన సంగీతం, మన కళలు?.'

'భారత శాస్త్రం ప్రకారం కాలం అనంతం. కాలం ఎప్పుడు ప్రారంభం అయింది? కాలం ఎప్పుడు అంతం అవుతుంది? ఇది తెలిసినవాడు లేడు. ప్రభువులు, ప్రభుత్వాలు, ఋషులు, ప్రవక్తలూ అందరినీ కాలం మింగేస్తుంది. యుగాలు, అంతం అవుతాయి. ప్రళయం వస్తుంది. మళ్లీ సృష్టి ప్రారంభం అవుతుంది. కాలం నిరంతరం సాగుతూనే ఉంటుంది. కాలమే సృష్టిస్తుంది. కాలమే రక్షిస్తుంది. కాలమే కష్టాలు కలిగిస్తుంది. కాలమే సర్వాన్నీ అంతం చేస్తుంది. కాలం మాత్రం సాగుతూనే ఉంటుంది. కాలానికి నిలకడ లేదు. కాలానికి కళ్ళూ, నోరూ ఉంటే ఎన్ని వాస్తవాలు వెల్లడించగలదో? కాలాన్ని జయించినవాడు లేడు. కాలం అజేయం. అందుకే "కాలోయం బ్రహ్మ" అన్నారు. ఈ కాలానికి నరుడు కొన్ని కొలతలు ఏర్పరచుకున్నాడు. అందుకు భూమి సూర్యుని చుట్టూ తిరిగి వచ్చిన కాలాన్ని సంవత్సరం అన్నాం. అది అంత నిర్దిష్టం కాదు. సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి 365 రోజుల 6 గంటలు పడుతుంది. ఆ ఆరు గంటలు సరిచేయడానికే నెల రోజుల వ్యత్యాసం, అధిక మాసాలు, లీప్ సంవత్సరం మొదలైనవి. అవి ఎప్పుడో కలుపుతాయి. ప్రతి ఏడాదీ జరగదు! మరి దీని నిర్దిష్టత ఏంటి?.'

నాలుగు యుగాల మొత్తం కాలం 43,20,000 (కృత: 17,28,000, త్రేతా: 12,96,000, ద్వాపరం: 8,64,000, కలియుగం: 4,32,000) సంవత్సరాలు. సృష్టి కాలం 4 కోట్ల 32 లక్షల సంవత్సరాలు. 4000 యుగాల తరువాత ప్రళయం. 4000 యుగాల కాలం సృష్టి ఉండదు. తరువాత సృష్టి మొదలు.సృష్టి ఆది నుండి ఇప్పటి వరకు 195,58, 85,120 పైగా సంవత్సరాలు గడిచాయి. కేవలం వందల, వేల సంవత్సరాల చరిత్ర మాత్రమే కలిగిన పాశ్చాత్యుల కొలతలతో వేదకాలాన్ని కొలవడం గజం బద్దతో ఆకాశాన్నీ, బకెట్ తో సముద్రాన్ని కొలవడం లాంటిది. వేదం ఒకసారి పుట్టి ఒకనాటికి ముగిసిన కావ్యం లాంటిది కాదు. అదొక నది, ఒక స్రవంతి, ఒక ప్రవాహం. ఋషులు దర్శించిందాన్నల్లా అక్షరబద్ధం చేస్తూ పోయారు. అందుకే వేదం అనంతం అన్నారు. ఈ అనంత స్రవంతులను వేదవ్యాసుడు సంహితలు చేశాడు. అప్పుడు అది సకల నదులు కలిసిన సముద్రం అయింది. వేదం సముద్రమై సమస్త ప్రాణులకూ సాయపడుతున్నది.'

'కలియుగం ప్రారంభమై ఇప్పటికి 5100 సంవత్సరాలు. భారతం ద్వాపరాంతం, కలియుగారంభంలో రచించబడింది. ఆ తరువాత వ్యాస రచన భాగవతం. భాగవతంలో వేదసంహితల గురించి చెప్పబడింది. వేదం సంహితలుగా ఏర్పడి 5000 సంవత్సరాలైంది. వేదం ఎప్పుడు ప్రారంభం అయిందీ చెప్పడం సాధ్యంకాదు. ఇంతకాలంగా ఒక నాగరికత, ఒక సభ్యత, ఒక సంస్కృతీ నిలిచి ఉండడం ప్రపంచంలో కనీవినీ ఎరుగని వింత!!.'

### ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-

'వేదం సంస్కృత భాషలో ఉంది. సంస్కృతానికి సంబంధించినంతవరకు తొలుత వ్యాకరణం ఆవిర్భవించింది. వ్యాకరణాన్ని అనుసరించి భాష ఏర్పడింది. అందుకే అది సంస్కృతం అయింది. సంస్కృతానికి స్వంత లిపి లేదు. అందుకోసం దేవనాగరి లిపిని ఆవిష్కరించారు మహర్షులు. లిపిని వేరుగా ఆవిష్కరించడానికి కారణం అది అన్ని భాషలకు ఉపయోగపడాలని. దేవనాగరి లిపి పరిపూర్ణమూ, నిర్దిష్టమూ. దీని అక్షరమాలనే, లిపులు వేరైనా, భారతీయ భాషలన్నీ అనుసరిస్తున్నాయి. అక్షరమాలలన్నీ "అ" తోనే మొదలైతాయి. జీవితం, భాష "అమ్మ"తో మొదలవుతుంది. దేవనాగరి లిపితో ఏ ఉచ్ఛారణనైనా వ్రాయవచ్చు. అంతటి సుసంపన్నమైన లిపిని మన మహర్షులు మనకు అందించారు. వేల సంవత్సరాలుగా ఆ లిపి నిరంతరాయంగా మానవజాతికి అక్షరామృతం ప్రసాదిస్తున్నది.'

'ఇన్ని వేల సంవత్సరాలుగా సంస్కృతం హిమవదున్నతమై, నిశ్చలంగా సూర్యకాంతి వలె, సజీవంగా నిలిచి ఉంది. ఇందుకు సాక్ష్యం అనంతమూ, అమరమూ అయిన సంస్కృత సాహిత్యం! వేదం, ఉపనిషత్తు, రామాయణం, భారత, భాగవతాలు కాలపు జరా జీర్ణాలను ఎదిరించి నిత్యనూతనంగా విరాజిల్లుతున్నాయి. వేదం తొలినుంచే అక్షరబద్ధం అయింది. దీనికి భాష ఉంది. లిపి ఉంది. ప్రాణం ఉంది. వేదం భూమి, ఆకాశం, వాయువు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాల వంటిది. ఇది శాశ్వతం. ఏ ఒక్క సమాజపు సొత్తు కాదు. ఇది సమస్త మానవాళికి చెందింది. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. సమస్త ప్రాణి జాలానికి వెలుగు ప్రసాదిస్తాడు. వేదం సూర్యుడిలాంటిది. తూర్పున ఆవిర్భవించింది. సకల ప్రాణిజాలానికి కాంతి ప్రసాదిస్తున్నది.

'వేదాన్ని అర్థం చేసుకోవడానికి స్వర జ్ఞానం అవసరం. మన మహర్షులు వేదాన్ని భద్రపరచడానికి మహాయజ్ఞం సాగించారు. వారు వేదపు అక్షరాలకు స్వరం కూర్చారు. స్వరానికి నిర్దిష్టత, శ్రావ్యత, మహిమ కలిగించారు. వేదానికి "ఉదాత్త, అనుదాత్త, స్వరిత, ఏకశ్రుతి" అనే నాలుగు స్వరాలున్నాయి. అర్థాన్ని పరిరక్షించడానికి స్వరం ఉపకరిస్తుంది. స్వరాన్ని బట్టి అర్థం మారుతుంది. వేదం శ్రుతి, అంటే విన్నది. వినసొంపైనది. స్వరయుక్తంగా చదివిన వేదం శ్రావ్యం. మహిమాన్వితం. అక్షరాన్నీ, స్వరాన్నీ ఇంతకాలంగా భద్రపరచిన ఉదాహరణ సృష్టిలో మరొకటి లేదు. తాళపత్ర, భూర్జర పత్రాల మీద వ్రాసుకుని, వాటిని వల్లించి, ఇన్ని వేల సంవత్సరాలు భద్ర పరచడం ప్రపంచ వింతల్లో సర్వ ప్రథమం కావాలి. అక్షరం, నాదయుక్తమైన వేదం జరాజీర్ణాలకు అతీతంగా నిత్య యవ్వనిలా నిలిచి ఉండడం వింత మాత్రమే కాదు, మహత్తు కూడా.'

'ఋషి సూక్తానికి కర్త మాత్రం కాదు. వేదం అపౌరుషేయం. ఋషి ఆ సూక్తానికి ద్రష్ట. స్మర్త మాత్రమే. అతడు ఆ సూక్తాన్ని అతీంద్రియంగా దర్శించి, దాన్ని గుర్తు పెట్టుకున్నాడు. వాస్తవానికి ఎవడూ దేనికీ కర్తకాదు. అన్నింటి కర్త పరాత్పరుడే. అతడు చేయిస్తున్నాడు. మనం చేస్తున్నాం. పరమపిత పరమేశ్వరుడు ఈ జగన్నాటక కర్త, దర్శకుడు. మనమంతా అతడు ఆడించినట్లు ఆడేవాళ్ళమే! మనం కర్తలమే అనుకుంటే మనం అనుకున్నవి అన్నీ కావాలి కదా! అలా కావడం లేదు! ఇది సర్వే సర్వత్ర అనుభవమే!! కాని కొందరు చెప్పడానికి ఇష్టపడరు!! వారు సత్యానికి తొడుగు వేస్తున్నారు. ఋషికి వేషం, వయస్సు ప్రధానం కావు. అతని జ్ఞానమే ప్రధానం. యువకుడైనా జ్ఞాని అయినవాడిని దేవతలు పెద్దగా భావిస్తున్నారు. వేదం ఋషులు అందరూ కూడా అపౌరుషేయానికి ద్రష్టలు, స్మర్తలు కారు.'

'వేదాల్లో దేవతలను అనేక విధాలుగా చెప్పడం జరిగింది. ప్రాచీనులుగా పుట్టినవారు దేవతలు, ప్రాచీనంగా పుట్టిన వారు మనుష్యులు. సత్యమే దేవతలు. అసత్యం మనుష్యులు. దేవతలందరి స్థానం పృథ్వియే అవుతున్నది. వేదం దేవతలను, మనుష్యులను సమానంగా భావిస్తున్నది. ఋషులు లాంటి నరులు స్వయం కృషితో దేవతలైనారు. వాస్తవంగా వేదం మానవుడిని, అతడి కృషిని, విశ్వాసాన్ని, మహాత్తునూ ఎక్కువగా విశ్వసిస్తున్నది. శుక్ల యజుర్వేద తొలిమంత్రంలో చెప్పిన విధంగా, దైవ సహాయం, ఈశ్వర సంకల్పం అవసరం. ఈ అనంత విశ్వ సత్యాన్ని వేదం ఆవిష్కరించింది. మానవ జీవితానికి కేవలం ఆధ్యాత్మికం కాని, కేవలం హేతువాదం కాని సరిపడవు. మానవ జీవితం ఏకాకి కాదు. అది అనేక విధాల సమాహారం. వేదం ఈ పరమ సత్యాన్ని గుర్తించింది. దీన్నిం కాదనడం కేవలం వాదన మాత్రమే!'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

# భావుకత నిండిన కవిత్వం - " అమ్మకు ఓజత చెప్పులు

"కొన్నింటిని అందరికీ చెప్పలేం/దాచి దాచి లోలోపల కుమిలిపోతాం..." అంటూ లేటెస్ట్ గా వొచ్చేశాడు కవి "లేదాళ్ళ రాజేశ్వరరావు" ..తన కొత్త పుస్తకం: "అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి "తో.... ఇవాళ, ఫేస్బుక్, వాట్సాప్ గ్రూపుల పుణ్యాన కవిత్వం ఏరులై కాదు, సముద్రాలై విస్తరిస్తోంది. ఇక మునకలే తరువాయి. పాఠకులు జాగ్రత్తగా ఎంచుకుని చదవాల్సిన తరుణం ఆసన్నమైంది. లేదాళ్ళ కవిత్వం ఎంచుకుని చదివేదే లేదాళ్ళ మూడవ ముద్రిత గ్రంథం ఇది. ఇటీవలే ఆవిష్కరణ జరుపుకున్నది. 1)కందిలి, 2)మౌనమూర్తి తరువాతి ముద్రణ. కవి యాకూబ్, గుడిపాటి, గోపగాని రవీందర్ ల అభిప్రాయాలతో అందంగా అచ్చువేసిన పుస్తకం ఇది. పేరుకు తగిన ముఖ చిత్రం వేశారు "ఏలూరి శేష బ్రహ్మం" గారు. కవి యాకూబ్ గారు, "ఈ కవి Wordsworth గారన్నట్లు Poetic diction ను...Language of common man రీతిన కొనసాగించారు " అని రాశారు తన ముందు మాట లో... ఇది యధార్థం.

ఈ కవి ఎక్కడా గంభీరమైన పదజాలం కోసమో, ఆకాశ విహారం చేసే అభివ్యక్తుల కోసమో ఆరాట పడలేదు. తనవైన ఫీలింగ్స్ ను తనదైన శైలిలో చెప్పడంలో అద్భుతంగా కృతకృత్యులయ్యారు. ముఖ్యంగా టైటి ల్ కవిత చెప్పుకో తగ్గది.

"పాడై పోతాయని అమ్మ చెప్పుల్ని తడవకుండా/ చేతిలో పట్టుకుని నడిచేది కొన్ని సార్లు..../ఇప్పుడా చెప్పులు గూట్లో స్తబ్దంగా కనిపిస్తాయి..!!/ముట్టుకున్నప్పుడల్లా మెత్తగా/ అమ్మ పాదాలు కందిపోతాయే-ఎమోనన్నంత మృదువుగా....!!" గుండెల్ని పిండేసే ఆర్ద్రతను పొదిగిన వాక్యాలు ఇవి.




ఈ పుస్తకం లో "యాపపుల్ల " కవిత కూడా చాలా బాగుంది. "నాన్న ఎవుసానికి/ అమ్మ ఒక్కొక్క ఆభరణమూ /అవుసుల వాళ్ళింటికి వెళ్ళినప్పుడు... ( అంటూ ముగింపులో....) "పోతూ పోతూ కాలగమ నంలో/ అమ్మకు కొత్త ఆభరణాలు వచ్చి చేరాయి/ ముక్కుకూ, చెవులకూ/ చిల్లులు పూడుకుపోకుండా యాపపుల్లలు...!!" ( అంటూ పాఠకుల హృదయాల్లో చెరగని దుఃఖాన్ని నింపుతాడు.)

తను గమనించినవే రాయడం ఈ కవి బలాలనుకుంటాను. అలాగే ఫీలింగ్స్ ను కూడా. అయితే, నారేషన్ పరంగా ఈ పుస్తకం లో నాకు, " గాంధారి ఖిల్లా" బాగా నచ్చింది.

మనమోసారి గుట్టమీద కలిశాం గుర్తుందా?/ రాతి మెట్లదారి గుండా ఓపిక చేసుకు నడిచాం నీకు గుర్తుందా....?/ పెద్దర్వాజా, చిందర్వాజా, /వడ్డెరాజుల కోట లోకి/ నాయకపు రాజుల కచేరీ దాటి,/ నడుస్తూ నడుస్తూ వెళ్ళామా లేదా!/ గోండు రాజుల నాగ దేవత,/ మంచినీళ్ళ మంచి బావులు, / రాళ్ళ మొలిచిన చెట్ల సియగం చూసిన గుర్తుందా నీకు...?/ మర్చిపోయిన కత్తి కోసం మళ్ళివెళ్ళిన చాకలోడిని గోడలోకి గోప్యంగా అణచి మింగిన మైసమ్మ కథ విన్నామా లేదా...?( one of the great Experience from poets ఇది. చదవాల్సిందే కదా మరి.)

అలాగే, " కల్యామాకు చెట్టు" కూడా one of the best poem. ఇదిలా ఉంటే, అన్నవరం దేవేందర్ గారి శైలిని అనుసరిస్తూ 1) నర్సవ్వ 2)కిరాయోళ్ళ గోస 3)పస్క తీర్థాలు... రాయడం ఇందులోని మరో పార్శ్వం. కొన్ని కవితలు చలం, అరుణాచలం భగవాన్ పైన రాసిన అభివ్యక్తుల మాదిరిగా చాలా మృదువుగా ఉన్నమి-అవి వరుసగా 1) నవ్వులన్నీ నిజమేనా 2) పురి విడిపోతుంది 3)పరితాపము 4)వర్షంలో వెనక్కి వెళ్ళటమంటే 5) లైన్ సెగ్మెంట్ 6) మనమెలా మాయమౌతున్నాం 7) అన్వేషణ 8) మాయ 9) ఒకానొక కథ చివర్న నేనుండను ( ఇది బెస్ట్ పోయెం). కాలం పైన రెండు కవితలున్నవి. ఒకదాని పేరు. "ఏ-కాలం ఆమె అయితే...." చాలా బాగుంది. కానీ, శీర్షికను కలుపుకుని చదవకుంటే ఈ కవిత పాఠకులకు అందడం. కష్టం. "దేవుడి దుఃఖం" కవిత నారేషన్ పరంగా చక్కని కవిత. అలాగే "ఎవరో నా వెనుక ఉండాలి" కూడా చెప్పుకో దగిన కవిత.

మరో మంచి కవిత "వాడికి ఆకలేసింది -" కానీ, ఇది మరో పుస్తకంలో రావాల్సింది. ఇలా చెప్పుకుంటూ వెళితే ఎంతైనా చెప్పవచ్చు. ఈ యువ కవి భావాలు అచ్చంగా బాగున్నవి. తప్పక చదవాల్సిన పుస్తకం. రచయిత లేదాళ్ళ రాజేశ్వర రావు గారికి అభినందనలు. పాలపిట్ట పబ్లికేషన్ ద్వారా వెలువడిన ఈ పుస్తకం కావలసిన వారు సంప్రదించవలసిన నంబరు 9441873602.

**-సూరారం శంకర్, 6305510758,**

# కమ్మని నీతి కథలు బాలకథా చంద్రిక

పిల్లలకు కథల ద్వారా చక్కటి నీతిని అందించవచ్చు. వారిలో నైతిక విలువలను పెంపొందించవచ్చు .పక్షులు జంతువులు పాత్రల ద్వారా విద్యార్థులకు నీతిని తెలియ చెప్తే వారి మనసుల్లో బలంగా నాటుకుంటుంది .వారు చెడు మార్గం వైపు వెళ్లకుండా సక్రమ మార్గంలో పయనించడానికి వీలవుతుంది .అందుకే బాల సాహిత్య కవులు తమ వంతు ప్రయత్నం గా చక్కటి కథలను అందిస్తున్నారు. టెక్నాలజీ పెరిగినటువంటి నేటి కాలంలో విద్యార్థులను పుస్తకాలు చదవడం వైపు ఆకర్షితులను చేయాలనే సంకల్పంతో, వాస్తవాలను చక్కటి నీతిని ,కథల రూపంలో తీసుకురావడం నిజంగా అభినందనీయమే. కొమ్ముల వెంకట సూర్యనారాయణ గారు జిల్లా విద్యా శిక్షణ సంస్థలో గణిత అధ్యాపకుడిగా పని చేస్తూ, తన ప్రవృత్తిగా బాలల కోసం కథలను రాయడమే లక్ష్యంతో తన వంతు ప్రయత్నం చేస్తున్నారని అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు . "నేటి బాలలే రేపటి పౌరులు" కదా వారిని మంచి మార్గంలో పయనించే మార్గంలో తన వంతు ప్రయత్నం చేస్తూ కమ్మని నీతి కథలు సంపుటిగా "బాలకథా చంద్రిక"ను తీర్చిదిద్దారు.

"ముక్కుసూటి "కథలో మనిషికి ముక్కుసూటితనం అన్ని సందర్భాలలో పనికిరాదని తెలియజేస్తూ, వెనుక ముందు ఆలోచన చేయాలనే గొప్ప సందేశాన్ని తెలుపుతుంది .రచయిత చక్కగా ఈ కథను మలిచిన విధానం బాగుంది. మరో కథ "అబద్ధం" ఇది కేవలం పిల్లలకే కాదు ,పెద్దలకు ముఖ్యంగా తల్లిదండ్రులను ఆలోచింపజేస్తూ, వారిలో మార్పును తీసుకువచ్చేలా, కనువిప్పును కలిగించే కథ. పిల్లలకు అబద్ధాలు




చెప్పి వారి లేత మనసులు మార్చాలని ప్రయత్నిస్తే అది అసలుకే మోసం అవుతుందని హెచ్చరించినటువంటి చక్కటి కథ . ఎందుకంటే పసిపిల్లల యొక్క మనసు అద్దం లాంటిది. అబద్ధం పసి మనసులపై ఎంతగానో ప్రభావితం చేస్తుంది. తప్పక చదవాల్సిన కథ ఇది.

"కలిసి ఉంటే కలదు సుఖం" అని చాటిచెప్పినటువంటి జంతువులు, పక్షుల కథ "ఐకమత్యం". కలిసి ఉండడం ద్వారా ఒకరికొకరు రక్షించుకుంటూ హాయిగా జీవితాన్ని కొనసాగించవచ్చు అనే గొప్ప సందేశాన్ని రచయిత సూర్యనారాయణ గారు పక్షులు జంతువుల పాత్రల ద్వారా విద్యార్థులకు తెలియజెప్పిన తీరు చాలా బాగుంది.

సమయస్ఫూర్తి లౌక్యం ప్రతి మనిషికి తప్పకుండా ఉండాలి ఎందుకంటే మన సమస్యను మనమే పరిష్కరించుకోవచ్చు ఇతరుల దగ్గరికి వెళ్ళవలసిన అవసరం లేదు అని విషయాన్ని "రామలింగడి సమయస్ఫూర్తి"కథ లో రచయిత తెలియజేశారు.

పసివాళ్ళు ప్రతి విషయాన్ని అంతగా పట్టించుకోరు అనుకునే వాళ్లకు కనువిప్పును కలిగించి ఒక చక్కని గుణ పాఠాన్ని నేర్పిన కథ" గుణపాఠం". ఇందులో పిల్లలు ప్రతి విషయాన్ని పరిశీలిస్తారు ప్రతి విషయం వారి హృదయాల్లో బలంగా నాటుకు పోతుందనే వాస్తవాన్ని ఈ కథలో తెలుసుకుంటాం. ఎదుటివారు చెప్పే మాటలు వినగానే ఏమాత్రం తొందరపడక దాని వెనకాల ఉన్న అంతరార్థాన్ని నిజాన్ని గ్రహించి ప్రవర్తించాలి లేకపోతే దాని వలన జరిగే నష్టం ఎన్నటికీ పూడ్చలేము అనే వాస్తవ సందేశాన్ని" వినినంతనే వేగపడక" కథలో రచయిత కొమ్ముల వెంకట సూర్యనారాయణ గారు చక్కగా ఆవిష్కరించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ బాల కథ చంద్రిక కథల సంపుటిలో ప్రతి ఒక్క కథ చక్కటి సందేశాన్ని వాస్తవాన్ని తెలుపుతూ రాసినటువంటి కథ. ఆబాల గోపాలం చదవాల్సిన కథల పుస్తకం. ప్రతి ఇంట్లో, ప్రతి విద్యార్థి చేతిలో పాఠశాలలో ఉండాల్సిన కమ్మని నీతి కథలు సంపుటి ఇది. ఇందులో మొత్తం 30 కథలు ఉన్నాయి .ప్రతి కథలో ఏదో సందేశం చెప్పడం నిజంగా అభినందనీయం. వృత్తిరీత్యా గణిత అధ్యాపకుడైన కూడా ,ప్రవృత్తిగా కథలు రాయడంలో కొమ్ముల వెంకట సూర్యనారాయణ గారిది అందవేసిన చేయిగా కనిపిస్తుంది . పుస్తక ముఖ చిత్రం పక్షులు అడవి జంతువులతో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది.ప్రతి కథలో శీర్షికకు తగ్గట్టు చిత్రాలు ఉండడం గొప్ప విషయం. ఆ చిత్రాల ద్వారా పాఠకులకు కథను చదవాలని ఆసక్తి కలుగుతుంది ఈ పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 100 .పుస్తకం ధర 120 రూపాయలు.

**పుస్తక ప్రతులకు: కొమ్ముల శ్రీ వెంకట మహాలక్ష్మి దేవి, ప్లాట్ నెంబర్ 205సాయి టవర్స్, వి ఎల్ పురం రాజమండ్రి, :9949602721**

**పుస్తక సమీక్షకులు : యాడవరం చంద్రకాంత్ గౌడ్ , 9441762105**




# శివమ్ దూబే విధ్వంసకర సెంచరీ.. అయ్యర్ ఫ్లేస్‌కు గురి!

టీమిండియా యువ బ్యాటర్ శివమ్ దూబే విధ్వంసకర శతకంతో చెలరేగాడు. దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీలో ముంబై జట్టు తంపున బరిలోకి దిగిన శివమ్ దూబే.. 110 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. ఉత్తరప్రదేశ్తో జరుగుతున్న మ్యాచ్లో శివమ్ దూబే వన్డే తరహా బ్యాటింగ్తో చెలరేగాడు. తద్వారా సుదీర్ఘ ఫార్మాట్లో రాణించే సత్తా తనకు ఉందని భారత్ సెలెక్టర్లకు మెసేజ్ ఇచ్చాడు. ఇప్పటికే హార్దిక్ పాండ్యా గైర్హాజరీలతో టీ20ల్లో సత్తా చాటిన శివమ్ దూబే.. అఫ్గానిస్థాన్తో ఇటీవల ముగిసిన సిరీస్లో దుమ్మురేపాడు.

వరుసగా హాఫ్ సెంచరీలు బాద దంతో పాటు బౌలింగ్లోనూ కీలక వికెట్లు తీసాడు. ఇప్పటికే టీమిండియా టెస్టో ఓ పేస్ ఆల్రౌండర్ లేక ఇబ్బంది పడుతుంది. దాంతో టీమ్ కాంబినేషన్ మేనేజ్మెంట్కు కష్టంగా మారింది. శివమ్ దూబే.. సుదీర్ఘ ఫార్మాట్లో ఇలానే నిలకడగా రాణించి.. బౌలింగ్లోనూ సత్తా చాటితే టీమిండియా టెస్ట్ టీమ్లోకి కూడా రీఎంట్రీ ఇస్తాడని ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు. 126 రన్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై శివమ్ దూబే విధ్వంసకర సెంచరీతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్లకు 303 పరుగులు చేసింది. ప్రస్తుతం ముంబై ఆధిక్యం 177 పరుగులకు చేరింది.

## ముగిసిన తొలి టెస్టు

# భారత్‌కు ఘోర పరాభవం

**చేజేతులా ఇంగ్లండ్‌కు విజయాన్ని అందించిన భారత్**

**హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా తొలిటెస్టులో ఓటమి**





హైదరాబాద్ .... భారత్ ఇంగ్లండ్ మధ్య హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ముగిసిన తొలి టెస్టులో భారత్ ఘోర పరాభవం మూటగట్టుకుంది. ఇరు జట్లూ విజయం కోసం హోరాహోరి పోరాడినా ఇంగ్లండ్ అద్భుత బౌలింగ్తో భారత్కు షాకిచ్చింది. నాలుగో రోజు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్లో 420 పరుగుల భారీ స్కోరు చేయడంతో భారత్ ముందు 231 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఛేదనలో భారత టాపార్డర్, మిడిలార్డర్ బొక్క బోర్లా పడింది. రెండో ఇన్నింగ్స్లో భారత్.. 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. 119 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్ను అశ్విన్ (84 బంతుల్లో 28, 2 ఫోర్లు), కోన శ్రీకర్ భరత్ (59 బంతుల్లో 28, 3 ఫోర్లు) లు ఆదుకోవడంతో భారత్ విజయానికి చేరువగా వచ్చినా తొలి టెస్టు ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హర్ట్లీ తన స్పిన్తో భారత్ను చుట్టేసి ఇంగ్లండ్కు విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్లో అతడు ఏడు వికెట్లు తీసి భారత్ను దెబ్బతీశాడు. ఆదివారం ఓవర్ నైట్ స్కోరు 316-6 తో నాలుగో రోజు ఆట ఆరంభించిన ఇంగ్లండ్.. మరో 104 పరుగులు జోడించింది. ఓలీ పోప్ (196) తృటిలో డబుల్ సెంచరీ కోల్పోయాడు. రిహాన్ అహ్మద్ (28), టామ్ హర్ట్లీ (34)లు రాణించడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్లో 420 పరుగుల భారీ స్కోరు చేసింది. టీమిండియా ముందు 231 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది.

**భారత్ బ్యాటింగ్ వైఫల్యం..**

లక్ష్య ఛేదనలో భారత్కు ఓపెనర్లు తొలి వికెట్కు 42 పరుగులు జోడించారు. తొలి ఇన్నింగ్స్లో ధాటిగా ఆడిన జైస్వాల్.. రెండో ఇన్నింగ్స్లో 35 బంతులాడి 15 పరుగులే చేశాడు. టామ్ హర్ట్లీ వేసిన 12వ ఓవర్లో భారత్కు డబుల్ షాకులు తాకాయి. జైస్వాల్తో పాటు శుభ్మన్ గిల్ () కూడా ఔటయ్యారు. 58 బంతులాడి 39 పరుగులు చేసిన కెప్టెన్ రోహిత్ శర్మను కూడా హర్ట్లీనే ఔట్ చేశాడు. 63 పరుగులకే భారత్ మూడు కీలక వికెట్లను కోల్పోయింది. ఈ క్రమంలో కెఎల్ రాహుల్ (22)కు జతగా భారత్ అక్షర్ పటేల్ (17)ను పంపింది. ఈ ఇద్దరూ నాలుగో వికెట్కు 32 పరుగులు జోడించారు. కానీ టీ విరామం తర్వాత భారత్ను హర్ట్లీ మళ్లీ దెబ్బకొట్టాడు. అక్షర్ పటేల్ను ఔట్ చేసి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆదుకుంటారనుకున్న రాహుల్, శ్రేయస్ అయ్యర్ (13)లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్లో 87 పరుగులు చేసిన రవీంద్ర జడేజా (2) స్టోక్స్ అద్భుతమైన త్రోకు రనౌట్ అయ్యాడు. అయ్యర్ను జాక్ లీచ్ ఔట్ చేయడంతో భారత్ ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

**ఆదుకున్న అశ్విన్ భరత్..**

క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్న భారత్ను సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ తో పాటు వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ ఆదుకున్నారు. స్పిన్తో విజృంభిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లను ఈ జంట అద్భుతంగా అడ్డుకుంది. అనవసరమైన షాట్లకు పోకుండా.. మంచి బంతులను గౌరవిస్తూనే కాస్త గతి తప్పిన బంతులకే పరుగులు రాబట్టారు. 8 వికెట్కు ఈ ద్వయం 8వ వికెట్కు 57 పరుగులు జోడించింది. ఇంగ్లండ్ బౌలర్లను 21 ఓవర్ల పాటు నిలువరించారు.

ఆఖర్లో హర్ట్లీ మరో స్ట్రోక్..

ఫలితం ఆఖరి రోజుకు తేలడం ఖాయమని అశ్విన్ భరత్లు సోమవారం ఉదయం వరకూ తీసుకెళ్తారని ఆశించిన భారత్ అభిమానులకు హర్ట్లీ వరుస షాకులిచ్చాడు. ఆట మరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా భరత్ను హర్ట్లీ బౌల్డ్ చేయడంతో భారత్కు ఎదురుదెబ్బ తగిలింది. అతడే వేసిన తర్వాతి ఓవర్లో అశ్విన్ ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. ఆఖరి బ్యాటర్గా వచ్చిన సిరాజ్(12) .. బుమ్రా (6) లు పదో వికెట్కు 25 పరుగులు జోడించి భారత శిబిరంలో ఆశలు రేపినా హర్ట్లీ వేసిన ఆఖరి ఓవర్లో సిరాజ్ స్టంపౌట్ అవడంతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది

# ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ 2024



హైదరాబాద్ : ఐక్యత, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ మరియు సాధికారతను వేడుక చేస్తూ నిర్వహించిన ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ (ఐడిసిఆర్) 2024 ను జనవరి 28, 2024న విజయవంతంగా నిర్వహించారు. ఐడిసిఆర్ 2024 లో 6250 మంది ఉత్సాహపూరితమైన రన్నర్లు పాల్గొన్నారు. ఐడిసిఆర్ 2024 ;లో అసాధారణమైన ఓర్పు మరియు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ , విష్ణు విట్టల్ రావు పురుషుల హాఫ్ మారథాన్ ఛాంపియన్గా నిలిచారు. పట్టుదల మరియు అథ్లెటిసిజం యొక్క స్ఫూర్తిని కలిగి ఉన్న ఉమా మరిపల్లి మహిళల హాఫ్ మారథాన్ విజేతగా నిలిచారు. 10 కి.మీ విభాగంలో, సాహిల్ అత్యంత వేగవంతమైన పురుషునిగా నిలిస్తే , అసమానమైన వేగం మరియు చురుకుదనాన్ని ప్రదర్శిస్తూ, 10 కి.మీ విభాగంలో అత్యంత వేగవంతమైన మహిళ టైటిల్ను బాధో కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు మరియు కమ్యూనిటీకి చెందిన 100+ మంది వ్యక్తులు చురుకుగా పాల్గొనడం జరిగింది.

ఐడిసిఆర్ 2024 ఎన్జిఓ భాగస్వామిగా వున్న నిర్మాణ్ తో కలిసి రూ. 60 లక్షలను సేకరించింది. మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ నిధులు ఉపయోగించబడతాయి. ఐడిసిఆర్ 2024 కు మైండ్స్పేస్ బిజినెస్ పార్క్ పార్టనర్గా మద్దతును కొనసాగించింది, ది వెస్టిన్ హాస్పిటాలిటీ పార్టనర్గా, కమల్ వాచ్ కో. ప్రైజ్ పార్టనర్గా, సెలబ్రేషన్ పార్టనర్గా ఫ్యూజన్9 అమ్నీసియా , గటోరేడే హైడ్రేషన్ సపోర్టును అందించింది, నిర్మాన్.ఆర్గ్ ఎన్జీఓ భాగస్వామిగా. ఫీవర్ ఎఫ్ ఎం రేడియో భాగస్వామిగా, మెడికవర్ హాస్పిటల్స్ మెడికల్ పార్టనర్గా తోడ్పాటు అందించాయి. ఐడిసిఆర్ 2024 మైండ్స్పేస్ బిజినెస్ పార్క్లో ముగిసే ముందు ఐకానిక్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్ మీదుగా ప్రశాంతమైన దుర్గం చెరువు సరస్సుతో సహా సైబరాబాద్ యొక్క సుందరమైన ప్రకృతి దృశ్యాల ద్వారా ఉత్తేజకరమైన ప్రయాణాన్ని అందించింది.

ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్లోని ఇనార్బిట్ మాల్ నుండి రన్ ను డాక్టర్ వినీత్ జి, ఐపిఎస్, డిసిపి సైబరాబాద్ పోలీస్, శ్రీమతి . శిల్పవల్లి డిసిపి సైబరాబాద్ పోలీస్, స్నేహ శబరీష్ ఐఏఎస్, జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి తదితరులు ప్రారంభించారు.





## హోరాహోరీ పోరు..

# పాట్నా-పుణె మ్యాచ్ టై

ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. పాట్నాలోని పాటలీపుత్ర ఇండోర్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన పాట్నా పైరేట్స్ - పుణెరి పల్టాన్ మ్యాచ్ 32-32 పాయింట్లతో 'టై'గా ముగిసింది. తొలి అర్ధ భాగం ముగిసేసరికి పుణెరి పల్టాన్ 19-14తో ఆధిక్యంలో నిలిచింది. పాట్నాను ఒక్కసారి ఆలౌట్ చేసి పుణెరి ఫస్ట్ హాఫ్లో దూకుడు ప్రదర్శించింది. కానీ సొంతగడ్డపై ఆడుతున్న పాట్నా పైరేట్స్ సెకండ్ హాఫ్లో గొప్పగా పుంజుకుంది. ట్యాకిల్ పాయింట్లతో సత్తాచాటుతూ పుణెరిని ఆలౌట్ చేసింది. అయితే గెలిచే అవకాశం ఉన్న మ్యాచ్ను పాట్నా టైగా ముగించింది. ఆఖర్లో వరుసగా రెండు పాయింట్లు కోల్పోయింది. డిఫెండింగ్లో ఆల్రౌండర్ అంకిత్ ఔట్వవగా, చివరి డూ ఆర్ డై రైడ్లో మంజీత్ రాణించలేకపోయాడు. పుణెరి పల్టాన్ జట్టులో కెప్టెన్ అస్లామ్ ముస్తాఫ 13 పాయింట్లు, ఆల్రౌండర్ మహ్మద్రీజ అయిదు పాయింట్లు సాధించారు. పాట్నా పైరేట్స్ టీమ్లో కెప్టెన్ సచిన్ తొమ్మిది పాయింట్లు, ఢిఫెండర్ మయూర్ అయిదు పాయింట్లతో రాణించారు. అదే వేదికగా జరిగిన మరో మ్యాచ్లో యూపీ యోధాస్పై దబాంగ్ ఢిల్లీ 36-27 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఢిల్లీ ఆధిపత్యం చెలాయించింది. ఆల్రౌండ్ షోతో 20-13 పాయింట్లతో ఫస్ట్ హాఫ్ను ఘనంగా ముగించింది. సెకండ్ హాఫ్లోనూ అదే జోరును కొనసాగిస్తూ మ్యాచ్ను సొంతం చేసుకుంది. దబాంగ్ ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ 11 పాయింట్లతో విజయంలో కీలక పాత్ర పోషించాడు. యోగేష్, మీథూ శర్మ చెరో అయిదు పాయింట్లు సాధించారు. యూపీ యోధాస్ జట్టులో రైడర్ గగన గౌడ 12 పాయింట్లు, డిఫెండర్ సుమిత్ ఏడు పాయింట్లతో పోరాడారు. యూపీ కెప్టెన్ ప్రదీప్ నర్వాల్ విఫలమయ్యాడు. ఎనిమిది రైడ్లలో రెండు పాయింట్లు మాత్రమే సాధించాడు. ఇవాళ పాట్నా వేదికగా రాత్రి 8 గంటలకు జైపూర్ పింక్ పాంథర్స్తో బెంగళూరు బుల్స్, రాత్రి 9 గంటలకు తమిళ్ తలైవాస్తో యు ముంబా తలపడనున్నాయి.

## గబ్బాలో వెస్టిండీస్ సంచలన విజయం..

ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. గబ్బా వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్టులో ఎనిమిది పరుగుల తేడాతో గెలిచింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై వెస్టిండీస్కు ఇదే తొలి టెస్టు విజయం. మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. టెస్టు క్రికెట్ ఖ్యాతిని పెంచేలా ఉత్కంఠగా సాగిన ఈ టెస్టులో అంతిమంగా విండీస్ పైచేయి సాధించింది. బొటనవేలు విరిగినా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టిన షామర్ జోసెఫ్ అద్భుత ప్రదర్శన చేశాడు. రెండో ఇన్నింగ్స్లో ఏడు వికెట్లు పడగొట్టి తమ జట్టుకు చరిత్రాత్మకంగా విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి వెస్టిండీస్ 64 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత వెస్టిండీస్ బ్యాటర్లు గొప్ప పోరాటపటిమ చూపించి 311 పరుగులు చేశారు. జాషువా డిసిల్వా




(79), కవెమ్ హోడ్జ్ (71), కెవిన్ సిన్క్లెయిర్ (50), అల్జారీ జోసెఫ్ (32) సత్తాచాటారు. అనంతరం ఆస్ట్రేలియా కూడా తక్కువస్కోరుకే అయిదు వికెట్లు కోల్పోయింది. 54/5తో కష్టాల్లో నిలిచిన ఆసీస్ ఉస్మాన్ ఖవాజా (75), అలెక్స్ కేరీ (65), ప్యాట్ కమిన్స్ (64★) ఆదుకున్నారు. మరోవైపు కామెంటరీ బాక్స్లో ఉన్న వెస్టిండీస్ దిగ్గజం లారా ఎమోషనల్ అయ్యాడు.





## ఐపీఎల్‌కు ఐదుగురు

# భారత స్టార్ ప్లేయర్లు దూరం ?

ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. మార్చి 22న ప్రారంభమయ్యే ఈ మెగా టోర్నీ మే 29న ముగియనుందని బీసీసీఐ వర్గాలు ఇప్పటికే సూత్రప్రాయంగా వెల్లడించాయి. దీంతో ఈసారి ఐపీఎల్ లో సత్తా చాటుకునేందుకు అన్ని జట్లూ సన్నాహకాల్లో బిజీగా ఉన్నాయి. ఈ టోర్నీలో పలువురు టీమిండియా స్టార్ ఆటగాళ్లు సత్తా చాటుకోవడం ద్వారా ఈ ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్ కు ఎంపిక కావాలని ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో మరికొందరు స్టార్లు ఈ టోర్నీకి దూరమవుతున్నారు. ఇలా ఈ సారి ఐపీఎల్ 2024కు దూరమవుతున్న స్టార్ ఆటగాళ్ల జాబితా చాలానే ఉంది. అయితే ఇందులో టీ20 వరల్డ్ కప్ కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్న ఐదుగురు టాప్ ఇండియన్ ప్లేయర్లు ఈసారి ఐపీఎల్ కు దూరమవుతున్నారు. ఇప్పటికే గాయాల పాలై చికిత్స అందుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్న ఈ ఐదుగురు ఆటగాళ్లు దూరం కావడం ఐపీఎల్ లో వారు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లకు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఈసారి ఐపీఎల్ 2024 టోర్నీకి దూరమవుతున్న టాప్ ఇండియన్ ప్లేయర్ల జాబితాలో మొహమ్మద్ షమీ, సూర్యకుమార్ యాదవ్, పృథ్వీ షా, హార్దిక పాండ్యా, రిషబ్ పంత్ వంటి వారు ఉన్నారు.

వీరంతా గతంలో టీమిండియాకు ఆడిన వారే. జట్టును తమ ఆటతీరుతో పలుమార్లు గెలిపించిన వారే. అలాగే గత ఐపీఎల్ టోర్నీల్లోనూ వీరు సత్తా చాటుకున్నారు. కానీ ఈసారి మాత్రం ఈ ఐదుగురు టాప్ ప్లేయర్లు పెవిలియన్ కు పరిమితం కాబోతున్నారు. టీ20 వరల్డ్ ర్యాంకింగ్స్ లో టాప్ లో ఉన్న మిస్టర్ 360, స్కైగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ గాయంతో తాజాగా ఆఫ్ఘనిస్తాన్ సిరీస్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న సూర్య ఐపీఎల్ లో ఆడటం ఇంకా ఖాయ కాలేదు. గతేడాది రోడ్డు ప్రమాదంలో గాయపడి జట్టులోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వికెట్ కీపర్ బ్యాట్స్ మెన్ రిషబ్ పంత్ కు ఈసారి ఐపీఎల్ టోర్నీలో ఆడే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్ లో మెరుపు ప్రదర్శన తర్వాత గాయపడ్డ మొహమ్మద్ షమీ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో ఐపీఎల్ కు దూరం కానున్నాడు. అలాగే గతంలో టీమిండియాలో మెరువులు మెరిపించి ఆ తర్వాత ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న పృథ్వీ షాకు ఐపీఎల్2024లో ఢిల్లీ క్యాపిటల్స్ నిరూపించుకునే అవకాశం ఇచ్చినా ఆడే అవకాశాలు కనిపించడం లేదు. వీరంతా అద్భుతాలేమైనా జరిగి ఐపీఎల్ లో ఆడితే మాత్రం టీ20 వరల్డ్ కప్ టీమ్ సెలక్షన్ లో బీసీసీఐ పరిగణనలోకి తీసుకునే అవకాశముంది.




సూర్య
విజయవాడ
సోమవారం
29 జనవరి 2024


# మీరు తిడితే.. మేము పడుతుంటామా? రేవంత్‌పై కడియం ఫైర్

జనగామ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికి హద్దు, అదుపు లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, సీనియర్ నేత కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సీఎంకు ఉండవలసిన హుందాతనం రేవంతడ్డిలో లోపిస్తుందని ఎద్దేవా చేశారు. మీరు తిడుతుంటే.. మేము పడుతూ ఉంటామా? అని మండిపడ్డారు. తమకు కూడా చీము, నెత్తురు ఉన్నది.. తాము కూడా ఎదో ఒక భాషలో తిట్టేలాగా? చేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ను చార్లెస్ శోభరాజ్, కేటీఆర్, హరీష్ రావులను బిల్లా-రంగా అని విమర్శించడం విడ్డూరమని అన్నారు. చార్లెస్ శోభరాజ్, బిల్లా- రంగా కంటే పెద్ద చరిత్ర రేవంత్ రెడ్డిది అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చరిత్ర తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్ను బొందపెట్టేవాడు.. ముక్కలు చేసేవాడు ఇంకా పుట్టలేదని అన్నారు. బీఆర్ఎస్ను పాతిపెట్టడం ఎవరితో కాదు.. నీ అయ్యతో కూడా కాదని తీవ్రంగా విమర్శించారు.



# సీఎం రేవంత్ నిర్ణయంపై బీసీల హర్షం

● కులగణనకై అన్ని పార్టీలు కేంద్రం పై ఒత్తిడి తేవాలి ● కుల గణనతో బీసీలకు న్యాయం ● బీసీ గురుకులాలకు, బీసీ స్టడీ సర్కిళ్లకు సొంత భవనాలు నిర్మించాలి ● వెంటనే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలి ● బీసీ సంఘం సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో జనగణనలో కులగణన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, స్కాలర్షిప్స్ పెంచాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ స్టడీ సర్కిల్ మంజూరు చేయాలని, స్కాలర్షిప్స్, ఫీజులు బకాయిలు చెల్లించాలని బకాయిలు లేకుండా గ్రీన్ ఛానల్ లో పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించడం అభినందనీయమని అన్నారు. ఆదివారం బీసీ భవన్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు రాజేందర్, తెలంగాణ ఐక్య వేదిక అధ్యక్షులు జి. అనంతయ్య 22 బీసీ సంఘాలు సమావేశం జరిగింది. ఇది గొప్ప చారిత్రక నిర్ణయం అని ప్రశంగించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. అలాగే ఆర్డినెన్స్ ప్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి, బి.హెచ్.ఈ.ఎల్, బి.డి.ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాల కోసం అవసరం. కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి వారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు లభిస్తాయి. జనాభా ప్రకారం కులాల కార్పొరేషన్లకు, పెడరేషన్లకు బడ్జెట్ కేటాయించి వారి ఆర్థికాభివృద్ధి కి చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది, కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులందరూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని కోరారు. జనగణన పట్టికలో 34 కాలమ్స్ పెట్టడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకించడం దుర్మార్గం. ఒక్క రూపాయి అదనపు ఖర్చు లేకుండా దేశంలోని కులాల వివరాలన్నీ వస్తాయి. ఎందుకు ప్రభుత్వం అంగీకరించడం లేదు. దేశంలోని 75 కోట్ల మంది బి.సి లకు అభివృద్ధి చేయకుండా భారతదేశం అగ్రదేశంగా తయారవుతుందా? ఎందుకింత బి.సి ల పట్ల కక్షా! వివక్షా ! బి.సి ల పట్ల కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో ప్రసాద్, భరత్ కుమార్, జి. గుజ్జ కృష్ణ యాదవ్, జి. అంజి, శివ కుమార్, రాందేవ్ మోడి, రామాంజనేయులు, శివ గోపి, పర్వతాలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన బీఆరెస్ ఎమ్మెల్యే : పార్టీ మారుతారని ప్రచారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా బీఆరెస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్ ) ఆదివారం కలుసుకున్నారు. ఎమ్మెల్యే పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

# భారాసను తొక్కేస్తామన్న వారే పోటీలో లేకుండా పోయారు

**మాజీ మంత్రి కేటీఆర్**



సిరిసిల్ల: గతంలో చాలామంది భారాస అధ్యక్షుడు కేసీఆర్, భారాసను తొక్కేస్తామని విమర్శించి ఎన్నికల పోటీలోనే లేకుండా పోయారని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో భారాస కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకంలో బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. దీని వల్ల నష్టపోతున్న ఆటో సోదరులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రజల పక్షాన ప్రశ్నించడంలో కేసీఆర్ కంటే బలమైన గొంతు దేశంలోనే లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ కలిసి భారాసను తొక్కేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాయని, అది ఎప్పటికీ సాధ్యం కాదని అన్నారు.

# ప్రజా భవన్ ర్యాష్ డ్రైవింగ్ కేసులో బోధన్ సీఐ ప్రేమ్‌కుమార్ అరెస్ట్



హైదరాబాద్: గతేడాది డిసెంబరులో ప్రజాభవన్ ముందు జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసు కీలక మలుపు తిరుగుతోంది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ ర్యాష్ డ్రైవింగ్ కేసులో పంజాగుట్ట పోలీసులు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. షకీల్ కుమారుడు, నిందితుడు సాహిల్ ను దుబాయ్ పారిపోయేందుకు సహకరించిన బోధన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, షకీల్ అనుచరుడు అబ్దుల్ వాసేని పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ గత డిసెంబర్ లో అర్ధరాత్రి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజా భవన్ ఎదుట బారికేడ్లను కారుతో ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన తరువాత, కేసు నుంచి బయటపడేందుకు తనకు బదులుగా డ్రైవర్ గా వేరే వ్యక్తిని పంపించే ప్రయత్నం చేశారు. కానీ విషయం బయటకు తెలిసి వైరల్ గా మారడంతో పోలీస్ శాఖ నష్ట నివారణ చర్యలు చేపట్టింది. కానీ అప్పటికే నిందితుడు సాహిల్ దుబాయ్ పారిపోయాడని, అందుకు 10 మంది సాయం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పంజాగుట్ట పోలీసులు ఆదివారం మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. షకీల్ కుమారుడు సాహిల్ దుబాయ్ పారిపోయేందుకు సహకరించిన బోధన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, షకీల్ అనుచరుడు అబ్దుల్ వాసేని బోధన్ లో అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తరలించారు.

# పంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

**తమ్మినేని వీరభద్రం**



హైదరాబాద్: గ్రామ పంచాయితీల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతున్నందున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి స్పెషల్ ఆఫీసర్లు నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోందని తమ్మినేని వీరభద్రం అన్నారు. దీన్ని సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయితీలకు విధిగా ప్రతి ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు జరపాలని.. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించాలని సూచించారు.

# ఢిల్లీలో మల్లు రవి బాధ్యతలు స్వీకరణ

● డప్పు వాయిద్యాలతో తెలంగాణ భవన్‌లోకి ఆహ్వానం ● సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాషాట్రల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని వ్యాఖ్య
● ఏఐసీసీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నేత



కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయనకు ఘనస్వాగతం లభించింది. డప్పు వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ పనులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా ఆయన వ్యవహరించనున్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ఏఐసీసీ పెద్దలకు మల్లు రవి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవిని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన విషయం తెలిసిందే.సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్లు రవి అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన 15 అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విన్నవించారని ప్రస్తావించారు. రాష్ట్రానికి చెందిన పలు అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు.

# మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై కమిటీ వేస్తాం

**టి కాంగ్రెస్ సీనియర్ నేత జి. నిరంజన్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు పై ,సెంట్రల్ వాటర్ కమిషన్, సెంట్రల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, ఇంజనీరింగ్ నిపుణుల తో రెండు మూడు రోజుల్లో ఒక కమిటీని వేసి చర్చిస్తామని తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ తెలిపారు. సి ఎమ్ రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ప్రకటనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నదని తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ యుగంలో జరిగిన అతి పెద్ద దగా, మోసానికి కాళేశ్వరము ప్రాజెక్టు ఒక నిదర్శనం. ఈ దగా, మోసము కేసీఆర్ పర్యవేక్షణలో జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు బయటపడి , 3 నెలలు దాటినా సంబందిత ఇంజనీరింగ్ అధికారులు చిత్తశుద్ధి లేకుండా, దాటవేసే విధంగా స్పందిస్తున్నారు.

ఇంజనీరింగ్ అధికారులు ప్రజల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను పక్కకు పెట్టి, కాంట్రాక్టర్ల అడుగులకు మడుగు లొత్తుతూ ,వారి ప్రయోజనాలను కాపాడుతూ, యావత్ ప్రపంచము లో తెలంగాణను అభాసుపాలు చేశారు. కాంట్రాక్టర్లు తమ భాధ్యతలకు తిలోదకాలిచ్చి ప్రజా ధనాన్ని దోచుకున్నారు. ఈ కాంట్రాక్టర్ల అందరినీ బ్లాక్ లిస్టులో పెట్టాలి. ఇంకా రాష్ట్రంలో వేరే పనులను వారికి అప్పగించి ఉంటే వారిని తప్పించాలి. వారు చేసే పనుల పై గట్టి నిఘా పెట్టాలి. ఇంత దారుణం జరిగితే ఇంతవరకు ఎవరినీ బాధ్యులను చేయ లేదు. ఎవరి పై దాఖలు చేయలేదు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా వెంటనే చర్యలు చేపట్టాలి. సిట్టింగ్ జడ్జి తో విచారణ సాధ్యమవుతుందా? లేదా? లేకుంటే ఈ పనులతో సంబందము లేని ఇంజనీరింగ్ నిపుణులతో కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోవాలి. క్రొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మక ముతో ఉన్నారు. కాలయాపన లేకుండా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకుని ప్రజలకు భరోసా కల్పించాలని నిరంజన్ కోరారు.

# బీసీల కులగణనను వెంటనే చేపట్టాలి

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి: ఎమ్మెల్సీ కవిత



దతియ (మధ్య ప్రదేశ్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ () చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో ఓబీసీ హక్కుల సాధన ఉద్యమం సాగాలని.. ఆయనలాగ పట్టదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని పేర్కొనారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ని ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హక్కుల కోసం మధ్య ప్రదేశ్ లో పోరాటాన్ని మొదలుపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలన్నారు. బీసీ కులగణన చేపట్టాలని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

**పీడిత్ అధికార్ యాత్ర..**

మధ్యప్రదేశ్ లోని దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ చేపట్టిన పీడిత్ అధికార్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దతియలో ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం పలికారు. యాత్రను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ రాష్ట్రానికి మొదటిసారి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆ రాష్ట్రానికి చెందిన ఝాన్సీ రాణి, అవంతిబాయి వంటి పోరాటయోధులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఇదే రాష్ట్రానికి చెందిన ఓబీసీ మహిళా ఉమా భారతి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, జాతీయ స్థాయిలో కీలక నాయకురాలిగా ఎదిగారని కవిత ప్రస్తావించారు. తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో కేసీఆర్ ఎప్పుడూ ధైర్యం కోల్పోలేదని, ఎన్ని ఒడిదిడుకులు ఎదురైనా లక్ష్య సాధన కోసం పనిచేసి తెలంగాణ సాధించారని గుర్తుచేశారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగించి ఉద్యమాన్ని నడిపించారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు సీఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని, ముఖ్యంగా రైతుల కోసం కేసీఆర్ చేసినన్ని కార్యక్రమాలు ఎవరూ చేయలేదన్నారు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు లైన్లు కట్టే పరిస్థితి లేకుండా చేయడంతో పాటు... రైతులకు పెట్టుబడిసాయం, పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధానాన్ని తీసుకొచ్చారని కవిత వెల్లడించారు. తెలంగాణను సీఎం కేసీఆర్ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి దాదావు 30 లక్షల మంది ఉద్యోగాలు కలిగేలా చేశారని గుర్తు చేశారు. కానీ ఝాన్సీ రైల్వే స్టేషన్ ను చూస్తే మధ్య ప్రదేశ్ నుంచి వలసలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందని, పెద్ద పరిశ్రమలు లేని కారణంగా చదువుకున్న పిల్లలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లి పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఇటువంటి పరిస్థితులు మధ్య ప్రదేశ్ లో మారాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ ఓటమికి కారణం అనేకం

● పథకాలు సక్రమంగా అమలు కాలేదు ● అయిన వాటిని మేం సరిగా చెప్పలేకపోయాం
● మాజీ మంత్రి ఎర్రబెల్లి సంచలన వ్యాఖ్యలు



పాలకుర్తి .. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తాజాగా సొంత పార్టీపైనే సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోవడానికి గల కారణాలేంటో చెప్పారు. దళిత బంధు, గిరిజన బంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు సక్రమంగా ఇవ్వకపోవడం వల్లే.. బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయిందని పేర్కొన్నారు. దళిత బంధు పథకం పద్ధతిగా ఇచ్చి ఉండే బాగుండేదని అభిప్రాయపడ్డారు. దళిత బంధు పథకంతోనే గిరిజన బంధు ఇవ్వాలని కొందరు, అలాగే బీసీ బంధు ఇవ్వాలని మరికొందరు ముందుకు రావడం వల్ల.. గత ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని చెప్పారు. పాలకుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంకా మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల క్రితమే డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ చేస్తే బాగుండేదని, పరిస్థితులు మరోలా ఉండేవని అభిప్రాయపడ్డారు. కానీ.. ఎన్నికల ముందు పంపిణీ చేయడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో, అలాగే నాయకత్వ నిర్ణయాల్లో లోపాలున్న మాట వాస్తవమేనని చెప్పారు. తాను కూడా కొన్ని తప్పులు చేశానని ఒప్పుకున్నారు. అయితే.. ప్రజలకు తాము సంక్షేమ పథకాలన్నీ అందించామని, అందుకు ప్రజలు ఆదరించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్దేనని దయాకర్ రావు కొనియాడారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పాలకుర్తిలో ప్రజలతో మమేకం కాకపోవడం వల్లే బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు. మనం ఎన్ని పనులు చేశాం, ఎన్ని పదవులిచ్చాం, ఎన్ని పైసలిచ్చాం అనేది ముఖ్యం కాదని.. ప్రజలతో మానవ సంబంధాలే ప్రధానమని నొక్కి చెప్పారు. మానవ సంబంధాల లోపాల వల్లే పాలకుర్తిలో ఓడిపోయామని అన్నారు. స్టేషన్ ఘనపూర్లో తనపై పోటీ చేసిన ప్రత్యర్థి డబ్బుల వరద పారించినా.. ప్రజలు మాత్రం తననే గెలిపించారన్నారు.

# బీఆర్ఎస్ పార్టీపై ప్రొఫెసర్ కోదండరాం ధ్వజం



హైదరాబాద్ : తెలంగాణ విపక్షం బీఆర్ఎస్ పార్టీపై టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ధ్వజమెత్తారు. ఓ బాధ్యత గల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వకుండా, శాపనార్థాలు పెట్టడం సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాలేదు... నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇస్తే ఎవరు కాదన్నారు... అంతేగానీ, త్వరలో ప్రభుత్వం కూలిపోతుంది, పడిపోతుంది అనడం సరికాదు అని ప్రొఫెసర్ కోదండరాం హితవు పలికారు. గత పాలకులు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని వ్యాఖ్యానించారు. పైసలతో ఏమైనా చేయగలమనే అహంభావం బీఆర్ఎస్ లో ఉందని విమర్శించారు.

# నేడు చేవేళ్ల, పరిగి సమావేశాలకు కేటీఆర్

హైదరాబాద్ : అసెంబ్లీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా రేపు 9 నియోజకవర్గాల్లో సమావేశాలు జరగనున్నాయి. పార్లమెంటు ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కేడర్ను సన్నద్ధం చేయడంలో భాగంగా సోమవారం నాడు ఆలేరు, నర్సంపేట, ఖైరతాబాద్, ఆందోలు, జగిత్యాల, జుక్కల్, వర్ధన్నపేట, చేవేళ్ల, పరిగి నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నారు. వీటిలో చేవేళ్ల, పరిగి నియోజకవర్గాల సమావేశాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు చేవేళ్లలోని కేజీఆర్ గార్డెన్లో జరిగే సమావేశానికి కేటీఆర్ హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు పరిగిలోని ఎస్ గార్డెన్లో జరిగే సమావేశంలో పాల్గొననున్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ షురూ

**మాజీ ఎంపి మధుయాష్కీ**



ఢిల్లీ: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ స్ట్రాంగ్ కౌంటరిచ్చాడు. త్వరలోనే కేసీఆర్ ఫామ్ హౌస్‌పై విచారణ చేసి అవినీతిని వెలికితీస్తామని హెచ్చరిక చేశారు. దీంతో, తెలంగాణలో రాజకీయం మరోసారి రసవత్తరంగా మారింది.

కాగా, మధు యాష్కీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి బీఆర్ఎస్ నేతలు గుంట నక్కలా వేచి చూస్తున్నారు. కానీ, మా ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదు. అనేక మంది విపక్ష ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. నేను పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. పార్టీ గెలుపు కోసం పనిచేస్తాను. రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష పదవి ప్రస్తుతం ఖాళీగా లేదు. అధిష్టానం బాధ్యతలు ఇస్తే నిర్వహిస్తాను అని స్పష్టం చేశారు.



# నిర్ణీత గడువులోగా స్టాక్ చేరాలి

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటీ మాచన రఘునందన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్టాక్. ఇంకా రాలేదు అన్న మాట రేషన్ దుకాణాల వద్ద వినే పరిస్థితి కలగొద్దని,అందుకే నిర్ణీత గడువు లోగా ఆయా చౌక దుకాణాల కు రేషన్ చేరాలని,జాప్యం ఎట్టి పరిస్థితుల్లో నూ ఉపేక్షించే ప్రసక్తి లేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డివ్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు ఆదివారం నాడు ఆయన కిస్మత్ పురా లో మట్లాడుతూ..ఫిబ్రవరి నెల కు గాను చౌక దుకాణాల కు రేషన్ కోటా మంజూరు అయ్యిందని చెప్పారు.నిర్ణీత పరిమాణం లో బియ్యం ను ఆయా చౌక దుకాణాల కు చేరేలా తగు ఏర్పాట్లు చేయాలని ఈ మేరకు గిడ్డంగి భాధ్యులకు నిర్దేశం చేశారు.శనివారం జరిపిన గిడ్డంగి తనిఖీ లో, డీలర్లు కొందరు తమకు సకాలం లో స్టాక్ అందటం లేదని ఫిర్యాదు చేశారని రఘునందన్ చెప్పారు.ఈ పరిస్థితి దరిమిలా ఫిబ్రవరి నెల కోటా ను ప్రజా పంపిణీ ప్రారంభం కంటే ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.స్టాక్ ఇంకా అందలేదు,రాలేదు అన్న వ్యాఖ్యలు డీలర్ల నుంచి వినదల్చుకోలేదని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని కల్పించే దిశగా ఏపీసీసీ అధినేత్రి వైఎస్ షర్మిల కసరత్తు మొదలుపెట్టారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీ క్యాడర్ను సిద్ధం చేస్తోన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉనికిని కోల్పోయిన జాతీయ పార్టీకి ఊపిరి పోసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇందులో భాగంగా జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు షర్మిల. వరుస బెట్టి కాంగ్రెస్ మాజీ నేతలను కలుసుకుంటోన్నారు. క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకొన్న వారినీ కలుస్తోన్నారు. మళ్లీ పార్టీలో చేరాలంటూ ఆహ్వానిస్తోన్నారు. ఈ క్రమంలో తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనే కార్డ్ను ఉపయోగించుకుంటున్నారు. అధికార కూటమికి నూకలు చెల్లాయ్ అంటూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఆ పార్టీని నడిపిస్తోన్నది, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నదీ తన సొంత అన్నే అయినప్పటికీ లెక్క చేయట్లేదు. తన రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తోన్నారు. మాటల దాడికి దిగుతున్నారు. దాని తీవ్రతను తగ్గించట్లేదు. అనుకూల ఓటు బ్యాంకు టార్గెట్ : వైఎస్ రాజశేఖరరెడ్డి అనుకూల ఓటు బ్యాంకును కాంగ్రెస్ టార్గెట్ చేసుకున్నట్టు తెలుస్తోంది. షర్మిల పదే పదే రాజన్న పాలన కనిపించడం లేదు. రాష్ట్రంలో అసలు పాలనే లేదన్న వ్యాఖ్యలు సంధిస్తున్నారు. ఏపీలో రాజకీయాలు సలసల మరుగుతున్నాయి. వైసీపీని టార్గెట్ చేసుకుని కాంగ్రెస్ సహాధ్యక్షురాలు వైఎస్ షర్మిల దూకుడుగా ముందుకు సాగుతున్నారు. తీవ్రమైన విమర్శలతో పాటు కుటుంబ వ్యవహారాలను కూడా కుండబద్దలు కొట్టేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే చివరికి అంతిమ లక్ష్యం ఓటు బ్యాంకును చీల్చడమే. వైసీపీకి అనుకూలంగా ఉన్న ఓటు బ్యాంకును తప్పించడమే. ఈ క్రమంలో ఆమె పదే పదే వైఎస్ పేరును ప్రస్తావిస్తున్నారు.

టార్గెట్ ఇదేనా : ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ తరవున షర్మిల రంగంలోకి దిగారనేది వాస్తవం. ప్రధానంగా వైఎస్ రాజశేఖరరెడ్డి అనుకూల ఓటు బ్యాంకును కాంగ్రెస్ టార్గెట్ చేసుకున్నట్టు తెలుస్తోంది. అందుకే షర్మిల పదే పదే వైఎస్ రాజన్న పాలన ఇప్పుడు కనిపించడం లేదు. రాష్ట్రంలో అసలు పాలనే లేదని వ్యాఖ్యలు సంధిస్తున్నారు. అదేసమయంలో రాష్ట్ర ప్రజలకు, పరిశ్రమలకు వైఎస్ రాజశేఖరరెడ్డి వాచ్మన్ లాగా పనిచేసి రక్షించారని, ఇప్పుడు తాకట్టు పెట్టేస్తున్నారని అంటున్నారు.

వైసీపీకి ఎఫెక్ట్ ఎంత? : ఈ వ్యాఖ్యల అంతరార్థం గమనిస్తే వైఎస్ ను అభిమానించేవారిని, ఆయన పాలనను కోరుకున్న మెజా రిటీ ప్రజలను ఆలోచనలో పడేసి వైసీపీకి దూరం చేయాలన్న ప్రధాన లక్ష్యం ఉంది. ఇదే కనుక కార్య రూపందాల్చితే వైసీపీకి షర్మిల ఎఫెక్ట్ తగులుతుందని అప్పుడే అంచనాలు కూడా వచ్చేస్తున్నాయి. సో ఇప్పుడు ఈ దిశగానే అధికార పార్టీ కూడా ఆలోచన చేస్తోంది. త్వరలోనే దీనిపై క్లారిటీ ఇవ్వాలని ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ నిర్ణయించుకుంది. తాజాగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన ప్రసంగంలోనూ ఈ తరహా సంకేతాలు వచ్చాయి.

కాంగ్రెస్ దూతగా : అయితే షర్మిల చేసిన వ్యాఖ్యలతో ఏపీలో ప్రభావితం అయ్యే ఓటు బ్యాంకు ఎంత? అనేది చూస్తే.. పెద్దగా కనిపించడం లేదు. ఆమె వ్యక్తిగతంగా సొంత పార్టీ పెట్టుకుని వచ్చి ఉంటే ఆ ప్రభావం వేరేగా ఉండేది. కానీ ఆమె వచ్చింది కాంగ్రెస్ దూత గా, నాయకురాలిగా. ఏపీసీసీ అధ్యక్షురాలిగా. సో..ఆమెను కాంగ్రెస్ నేతగానే చూస్తున్నారు.దీంతో కాంగ్రెస్ పై ప్రజలు ఎలాంటి అభిప్రాయం ఉందో..ఆమెపైనా అంతే ఉంటుంది. ఇక వైఎస్ వేటికి కాపలాకాశారు? అనేది ఎవరూ పట్టించుకోవడంలేదనేది వాస్తవం. కానీ ఆయన పెట్టిన కీలకమైన పథకాలు అమలవుతున్నాయా? లేదా? అనేది చూస్తున్నారు.



పథకాల పరిస్థితి ఇదీ : వీటిలో ఆరోగ్య శ్రీపథకం అత్యంత కీలకం. అదేవిధంగా మహిళలకు ప్రోత్సాహం. ఇక,మరో ముఖ్యమైన అంశం మైనారిటీలకు ప్రాధాన్యం ఇవ్వడం. సామాజిక పింఛన్లను పెంచడం. వివాదరహితంగా పాలన సాగించడం. ఈ విషయాలు మాత్రమే నగరం నుంచి పట్టణం వరకు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వీటి ఆధారంగా వైసీపీ పాలనను అంచనా వేస్తే ఆయా పథకాలను సమగ్రంగా అమలు చేయడమే కాకుండా మరింత మెరుగులు దిద్దిన పరిస్థితి కనిపిస్తోంది. ఆరోగ్య శ్రీలో వైద్య సేవలు పెంచడమే కాకుండా దీని లిమిట్ ను ఏకంగా 25 లక్షలకు చేశారు.

కొంత వరకే పరిమితం? : ఇక, పింఛన్లను పెంచుతూ వెళ్లి ఇంటింటికీ అందిస్తున్నారు. వివాదాలు లేకుండా పాలన సాగిస్తున్నారు. సామాజిక వర్గాలకు, ముఖ్యంగా మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళలకు అవకాశం కల్పిస్తున్నారు. ఇలా చూస్తే వైఎస్ పాలనలో ఉన్నవన్నీ ఇప్పుడు జరుగుతున్నాయి. కాబట్టి షర్మిల చీల్చే ఓటు బ్యాంకుపెద్దగా కనిపించడం లేదు. అయితే కొంత వరకు ప్రభావం చూపించే అవకాశం ఉంది. అది ఏమేరకు అనేది కొంత సమయం పట్టే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.

వైఎస్సార్కు కొత్త అర్థం చెప్పిన షర్మిల : వైఎస్సార్- వైఎస్ జగన్ మధ్య పోలికలను తీసుకు వస్తున్నారు. తండ్రి పాలనకు- అన్న పాలనకు చాలా వ్యత్యాసం ఉందంటూ లోపాలను ఎత్తి చూపుతున్నారు. ప్రత్యేక హోదా అంశాన్నీ ప్రస్తావిస్తోన్నారామె. బీజేపీతో దోస్తీ కోసం వైఎస్ జగన్- చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వం వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని, ఆ పార్టీలో వైఎస్సార్ లేరనీ చెబుతున్నారు. వైఎస్సార్ అనే పేరుకు కొత్త అర్థాన్ని ఇచ్చారు. వై- వైవీ సుబ్బారెడ్డి, ఎస్- సాయిరెడ్డి, ఆర్- రామకృష్ణా రెడ్డి అంటూ విడమరిచి చెప్పారు. వైఎస్సార్ది మాత్రం కాంగ్రెస్ పార్టీనే అంటూ వివరించారు షర్మిల. వైఎస్ఆర్సీపీలో వైఎస్సార్ లేదని, అది జగన్ రెడ్డి పార్టీ అని విమర్శించారు.

## మహిళల పథకాలు వివరించాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రాంతీయ పార్టీల పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మహిళామోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శక్తిందన్ పేరిట నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాంతీయ పార్టీలు మహిళా సంఘాలను రాజకీయంగా స్వలాభం కోసం ఉపయోగించుకున్నారు. స్వయం సహాయక సంఘాలకు కేంద్రప్రభుత్వం నిధులిస్తే అసలు స్వయం సహాయక సంఘాలకు తామే ఆధ్యులమంటూ ప్రచారం చేసుకున్న నేతలను చూసామంటూ పురందేశ్వరి తన ప్రసంగంలో నర్మగర్భంగా ప్రస్తావిస్తూ చివరిలో ఈ ప్రాంతీయ పార్టీల వైఖరిలను ఎండగట్టారు. ఒరిస్సాలో బిజు జనతాదళ్ స్వయం సహాయక సంఘాలకు నయా పైసా బడ్జెట్ ఇవ్వక పోయినా మహిళలకు తామే నిధులు ఇస్తున్నామంటూ ప్రచారం చేసుకుని మహిళా ఓట్లుతో ఏవిధంగా అధికారంలోకి వచ్చిందీ వివరించారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో గతంలో తెలుగుదేశం, ప్రస్తుతం వైసీపి కూడా మహిళా సంఘాలను రాజకీయ సమావేశాలకు వినియోగించుకుంటున్నారని వైసీపి మరొక అడుగు ముందుకు వేసి వైసీపి కార్యక్రమాలకు హాజరుకాక పోతే బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా అభ్యున్నతికి కృషి చేస్తోంటే ప్రాంతీయ పార్టీ లు రాజకీయం చేస్తున్నాయని పురందేశ్వరి ప్రాంతీయ పార్టీలకు చురకలు అంటించారు. స్వయం సహాయక సంఘంలో ఒక్కో మహిళకు రెండులక్షలు ఆర్థిక సహకారం అందిస్తున్న కారణంగా మహిళా భివృద్ధి వేగవంతం అయిందని ఇదే విషయం తాను రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్న సందర్భంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను కలసిన సందర్భంలో చెప్పారని ఇదే అభివృద్ధిని నరేంద్ర మోడీ కోరుకున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి మహిళలకు చేస్తున్న సంక్షేమం వివరించేందుకు మహిళా మోర్చా నడుంబిగించాలని పురందేశ్వరి పిలువునిచ్చారు. బెల్గాం ఎమ్మెల్యే శక్తివందన్ ప్రోగ్రాం దక్షిణాది రాష్ట్రాల ఇంఛార్జి శశికళ మహిళా మోర్చానేతలకు దిశానిర్దేశం చేశారు. మహిళా సంఘాలతో ఏవిధంగా మిళితం కావాలన్న విషయాలను వివరించారు. సమావేశానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ అధ్యక్షత వహించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మహిళా మోర్చా ప్రభారి, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ తదితరులు వేదికను అలంకరించారు.

# ఎన్నికల సమరానికి రెడీ..!

- అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న పార్టీలు
- రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం
- పక్కా వ్యూహంతోనే షర్మిల పర్యటన
- ఎంపీ సీట్లపై ఆశలు పెట్టుకున్న బీజేపీ
- ఒకే అజెండాతో అటు జగన్-ఇటు బాబు, పవన్ ఫిక్స్?





గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. ఇంకో నెలరోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడబోతోంది. లోక్సభ, అసెంబ్లీ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి మార్చి రెండో వారంలో షెడ్యూల్ విడుదల అవుతుందనే అంచనాలు ఉన్నాయి. గడువు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఆ దిశగా ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వై వైపు, తెలుగుదేశం- జనసేన కూటమి, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ మరోవైపు ఈ ఎన్నికల సమరానికి సిద్ధపడుతున్నాయి. వరుసగా రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన వ్యూహాలు, అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఇందులో భాగంగా ఇప్పటికే నాలుగు విడతల్లో 68 లోక్సభ, అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇన్చార్జిలను ప్రకటించింది. నేడో, రేపో అయిదో జాబితా వెలువడనుంది. అటు తెలుగుదేశం పార్టీ- జనసేన తమ అభ్యర్థుల జాబితాలను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం రా..కదలిరా పేరుతో టీడీపీ జనంలోకి వెళ్తోంది. బహిరంగ సభలు, రోడ్ షోలతో పూర్తి స్థాయి ప్రచారానికి దిగింది. నియోజకవర్గాలవారీగా సమీక్ష సమావేశాలను ఈ రెండు పార్టీలు నిర్వహిస్తున్నాయి.

ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. రాజకీయ పార్టీలు వ్యూహప్రతివ్యూహాలపై కసరత్తు చేస్తున్నాయి. అదే సమయంలో గతంలో వర్కవుట్ అయిన సక్సెస్ ఫుల్ వ్యూహాలపైనా దృష్టిపెడుతున్నాయి. అలాంటిదే ఓ వ్యూహాన్ని ఇప్పుడు కాంగ్రెస్ లో ఎంట్రీ ఇచ్చిన కొత్త పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల కూడా అమల్లో పెడుతున్నారు. గతంలో 2019 ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందు పరిస్థితుల్ని గమనిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రత్యేక హోదా సహా విభజన హామీల్ని అమలు చేయించడంలో తడబడుతోంది. ఇదే అదనుగా చంద్రబాబును గద్దె దింపేందుకు ఇదే సరైన సమయం అని భావించిన జగన్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడం వల్ల జరుగుతున్న నష్టాన్ని విద్యార్థులు, యువత, సాధారణ జనంలోకి భారీగా తీసుకెళ్లారు.దీంతో చంద్రబాబుపై ఒత్తిడి అమాంతం పెరిగింది. చివరకు ఎన్డీయే సర్కార్ నుంచి తమ మంత్రుల్ని వెనక్కి తీసుకోవడంతో పాటు బీజేపీతో బంధాన్ని ఆయన కటీఫ్ చేసుకున్నారు. అయినా చంద్రబాబును వదలకుండా టార్గెట్ చేస్తుండటంతో చివరికి అన్నింటికీ తెగించి ధర్మపోరాటం పేరుతో చంద్రబాబు జాతీయ జాతీయ స్థాయి నేతల్ని కూడగట్టారు. చివరికి బీజేపీకి టార్గెట్ గా మారిపోయి పూర్తిగా నష్టపోయారు. ఇప్పుడు ఇదే వ్యూహం అనుసరించి అన్న జగన్ పై ఒత్తిడి పెంచేందుకు షర్మిల సిద్ధమవుతున్నారు.



పక్కా వ్యూహం తోనే షర్మిల పర్యటన : ఏపీలో పీసీసీ ఛీఫ్ గా బాధ్యతలు చేపట్టాక మెరుపు వేగంతో రాష్ట్రాన్ని చుట్టేస్తున్న వైఎస్ షర్మిల ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో కొన్ని వ్యూహాత్మక అంశాలనే తెరపైకి తెస్తున్నారు. దీంతో అన్న జగన్, బీజేపీపై వ్యతిరేకత మాత్రమే ఎక్కువగా ఆమె మాటల్లో కనిపిస్తోంది. కానీ ఈసారి ఎన్నికల్లో కాకపోయినా ఐదేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో అయినా కాంగ్రెస్ ను బలమైన శక్తిగా మార్చేందుకు దీర్ఘకాలిక వ్యూహంతోనే షర్మిల ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

ఎంపీ సీట్లపై ఆశలు పెట్టుకున్న బీజేపీ : ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై వ్యతిరేకత తీవ్రంగా ఉంది. బీజేపీకి ఈసారి దక్షిణాది నుంచి ఎంపీ సీట్లు కూడా నామమాత్రంగా వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు, కేరళ, ఏపీ వంటి రాష్ట్రాల్లో బీజేపీ ఖాతా తెరవడం కూడా కష్టమే. దీంతో కేవలం తెలంగాణ, కర్నాటక లక్ష్యంగా బీజేపీ ఎంపీ సీట్లపై ఆశలు పెట్టుకుంది. మొత్తంగా చూసుకుంటే కర్నాటకలో అధికారం కోల్పోయాక, తెలంగాణలో విఫలమయ్యాక దక్షిణాదిలో బీజేపీ వ్యూహాలకు పూర్తిగా చెక్ పడినట్లయింది. ఏపీలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. ఇక్కడ బీజేపీకి ఒక్క ప్రజాప్రతినిధి లేకపోయినా తాను అనుకున్న పనులన్నీ వైసీపీ, టీడీపీ వంటి పార్టీలతో కానిచ్చేస్తోంది. ఇప్పుడు వాటికీ బ్రేక్ వేయగలిగితే షర్మిల సక్సెస్ అయినట్లే. దీంతో వైఎస్ షర్మిల చూపంతా ఇప్పుడు బీజేపీ వ్యతిరేకతను జనంలోకి తీసుకెళ్లడం ద్వారా ఇక్కడి ప్రాంతీయ పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేనకు చెక్ పెట్టడంపైనే ఉంది. అలాగే బీజేపీతో స్నేహం చేస్తూ కూడా మైనార్టీలు, ఇతర బీజేపీని వ్యతిరేకించే వర్గాల ఓట్ల సాయంతో అధికారం చెలాయిస్తున్న వైసీపీని దెబ్బతీయాలన్నది షర్మిల వ్యూహంగా తెలుస్తోంది.



టికెట్లు దొరకని నేతలు కాంగ్రెస్ వైపు మొగ్గు : రాష్ట్రంలో ఒకప్పుడు ఏమాత్రం ఆశల్లేని పరిస్దితుల్లో చంద్రబాబు సాయంతో ఎంట్రీ ఇచ్చి కొన్నీ సీట్లు గెల్చుకున్న బీజేపీ ఇప్పుడు ఆ సీట్లు లేకపోయినా తమకు నష్టం లేని పరిస్థితికి వచ్చేసింది. దీంతో ఇప్పుడు బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుగా, గతంలో కాంగ్రెస్ కు బలమైన ఓటు బ్యాంకుగా ఉండి ఆ తర్వాత వైసీపీకి మళ్లి ముస్లింలు, క్రైస్తవుల ఓట్లను తిరిగి కాంగ్రెస్ వైవుకు తెచ్చే లక్ష్యంతో షర్మిల అడుగులేస్తున్నారు. దీంతో ఇప్పుడు వాటిని కాపాడుకోవడం ప్రధానంగా వైసీపీకి సవాల్ గా మారబోతోంది. అలాగే ఈసారి ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండేందుకు చంద్రబాబు, పవన్ జోడీ కట్టారు. ఇప్పుడు వైసీపీ వ్యతిరేక ఓటును అనివార్యంగా షర్మిల పార్టీ కాంగ్రెస్ కూడా కొంత మేర చీల్చుకోబోతోంది. అలాగే వీరిద్దరూ బీజేపీ మిత్రులన్న అంశాన్ని జనంలోకి గట్టిగా తీసుకెళ్తే సమస్యలు తప్పవు. కాంగ్రెస్ లో ఇప్పటికే ఉన్న నేతలతో పోలిస్తే షర్మిల జనాకర్షణ కారణంగా ఇతర పార్టీల్లో టికెట్లు దొరకని నేతలు ఆ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఓటు బ్యాంక్ పూర్తిగా మళ్లకపోయినా కొన్ని ఓట్లు చీల్చినా రేపు విపక్షాలకు కచ్చితంగా ఇబ్బందులు తప్పవు. షర్మిల వేస్తున్న అడుగుల్ని ఎవరూ విస్మరించలేని పరిస్థితి నెలకొంది.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 విజేత వల్లభనేని వెంకట్రావు యూత్



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలలో తాడేపల్లికి చెందిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన మ్యాచ్లో డీజే 2023 జట్టు 54 పరుగులతో విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచింది. మధ్యాహ్నం వల్లభనేని వెంకట్రావు యూత్ వర్సెస్ అన్నాపబుల్ మధ్య ఉత్కంఠ బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు గెలుపొందింది. నియోజకవర్గ నాయకులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోగా, జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్ను ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇతర మఖ్య అతిథులతో కలిసి ఉత్కంఠ బరితంగా జరిగిన మ్యాచ్ను వీక్షించి అనంతరం బహుమతులు అందజేశారు. వందలాది మంది క్రీడాకారులు, అభిమానులతో నారా లోకేష్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ కింజరావు రామ్మోహన్ నాయుడు, పోలిట్బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పి గన్నవరం నియోజకవర్గ టూమెన్ కమిటీ కన్వీనర్ గంటి హరీష్ మధూర్, తదితరులు పాల్గొన్నారు.


### విజయవాడ నగర పాలక సంస్థ

టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.ఎస్5-100217/2015 – E.No.27332 తేది.27-01-2024.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మామిడికాయల సీజన్ నందు మామిడికాయల విక్రయదారుల నుండి అడ్మినిస్ట్రేటివ్ పన్ను వసూలు చేసుకొను హక్కును టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకుగాను టెండర్లు ఆహ్వానించుచున్నది.

షెడ్యూల్ వివరములు

| వ. నెం. | లీజు వివరములు | లీజు వసూలు చేసుకొను ప్రదేశము (Area) | ఆఫీసువారు నిర్ణయించిన కనీస లీజు మొత్తము రూ. | ధరావత్తు (E.M.D) రూ. | టెండరు షెడ్యూల్ ఖరీదు ఒక్కొంటికి రూ. | లీజు కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | మామిడికాయల సీజన్ నందు అడ్మినిస్ట్రేటివ్ పన్ను వసూలు చేసుకొను హక్కు ఇచ్చుట కొరకు | విజయవాడ నగరపరిధిలో (సర్కిల్-I, II & III ఏరియాలలో) | 18,18,108/- | 4,54,527/- | 5,000/- | CESS వసూలు చేసుకొను హక్కును [illegible] 2024 నుండి 31-07-2024 వరకు |

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాలావధి: ది.29-01-2024 నుండి 05-02-2024 వరకు (ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు)

టెండరు దాఖలు చేయు సమయము: ది.06-02-2024 ఉ. 11.00 గం.ల నుండి మ.2.00 గం.ల వరకు

బహిరంగ వేలము నిర్వహించు సమయము: ది.06-02-2024 సా. 4.00 గం.లకు

టెండరు షెడ్యూల్ పొందుటకు, దాఖలు చేయు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము: ఎస్టేట్ సెక్షన్, సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయము ఆవరణ

యితర వివరములు కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

గమనిక: టెండరు తేది, సమయము, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- కమీషనర్

# సూర్య సినిమా సమ్మర్‌లో కుర్ర హీరోల దండయాత్ర

**సంక్రాంతి సందడి ముగిసిపోయింది. చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయం సాధించింది హనుమాన్ మూవీ. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. నాగార్జున నా సామి రంగ కూడా మంచి కలెక్షన్లే రాబట్టింది. ఇక గుంటూరు కారం, సైంధవ్ మిక్స్ డ్ టాక్ అందుకున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి సమ్మర్ పై పడింది. పొంగల్ సీజన్ తర్వాత ఎక్కువగా వేసవిలోనే సినిమాలు విడుదలవుతుంటాయి.**

అయితే ప్రతీ సంవత్సరం వేసవిలో పెద్ద హీరోలు ఎక్కువగా పోటీ పడుతుంటారు. వారి సినిమాలే ఎక్కువగా రిలీజ్ అవుతుంటాయి. అయితే ప్రస్తుతం మాత్రం ఆ ట్రెండ్ మారిందనే చెప్పాలి. ఈ సారి మాత్రం టాలీవుడ్ లో యువ హీరోలదే హవా కనిపిస్తోంది. బడా హీరోల సినిమాలు ఇంకా సెట్స్ పై ఉండడంతో.. అవన్నీ 2024 సెకండ్ పార్ట్‌లో రిలీజ్ కానున్నాయి. మరికాస్త సమయం పట్టేటట్టే ఉంది. దీంతో సమ్మర్ స్పెషల్‌గా కుర్ర హీరోలు ఈ సారి తమ సత్తా చాటనున్నారు. తమ చిత్రాలతో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. వారెవరు? ఆ చిత్రాలేంటి అన్నది ఓసారి చూసేద్దాం.

ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మూవీ కల్కితో పాటు విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్, సిద్ధు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ చిత్రాలు కర్చీఫ్ లు వేసేశాయి. మే9న కల్కి రిలీజ్ కానుండగా.. టిల్వ్లు స్క్వేర్ మార్చి 29వ తేదీన విడుదల కానుంది. ఫ్యామిలీ స్టార్ ఏప్రిల్ 5వ తేదీన రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ తేదీని షెడ్యూల్ చేసుకున్న దేవర మూవీ పోస్ట్ పోన్ కానున్నట్లు సమాచారం. వీటితోపాటు మరికొన్ని సినిమాలు సమ్మర్ కు రెడీ అవుతున్నాయి.

**ప్రభాస్ కల్కి...** ఇటీవల విడుదలైన సలార్ సినిమాతో హిట్ ట్రాక్ లోకి వచ్చారు ప్రభాస్. తాజాగా ప్రభాస్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో నటిస్తున్న 'కల్కి 2898 ఏడి' సినిమా నుంచి ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. ఈ సినిమా చెప్పిన డేట్ కంటే ముందే విడుదల చేయనున్నట్లు టాక్ నడుస్తోంది. కల్కి 2898 ఏడి.సైన్స్ ఫిక్షన్ జానెర్ లో వస్తున్న ఈ సినిమాకి మహానటి మూవీ ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లింప్స్ వీడియో సినిమాపై ఊహించని స్థాయిలో అంచనాలను పెంచేసింది. ప్రస్తుతం షూటింగ్‌లో ఉన్న ఈ సినిమాలో, కోలీవుడ్ సీనియర్ హీరో, యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ విలన్ గా కనిపించనున్నారు. సుమారు 600 కోట్ల బడ్జెట్ తో అత్యున్నత సాంకేతిక విలువలతో హాలీవుడ్ రేంజ్ లో ఈ సినిమాని రూపొందిస్తున్నారు. బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సినిమాలో, ప్రభాస్ సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనే హీరోయిన్‌గా నటిస్తోంది.దిశా పటాని, దుల్కర్ సల్మాన్‌కీ రోల్స్ ప్లే చేస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని తొలుత వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాని విడుదల చేయాలనుకున్నారు. కానీ షూటింగ్ ఆలస్యంతో పాటు మరికొన్ని ఇతర కారణాలవల్ల సమ్మర్ కి వాయిదా వేశారు. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేసే అవకాశం ఉంది.

**విజయ్‌దేవరకొండ ఫ్యామిలీస్టార్...** ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా తొలిభాగం దేవర పార్టు 1 ఏప్రిల్ 5న రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ సినిమా విడుదల ఈ ఏడాది సెంకండాఫ్కి వెళ్లుంది. దీంతో విజయ్ దేవరకొండ ఫ్యామిలీస్టార్ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుందని తెలిసింది. గీత గోవిందం వంటి బ్లాక్బస్టర్ హిట్ తర్వాత హీరో విజయ్దేవరకొండ, దర్శకుడు పరశురామ్ కాంబినేషన్లో రూపొందుతున్న సినిమా ఇది. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మికా మందన్నా ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లుగా తెలిసింది. దిల్ రాజు, శిరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా కాకుండా.గౌతమ్ తిన్ననూరితో ఓ చిత్రం చేయనున్నారు విజయ్‌దేవరకొండ. మార్చిలో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం అవుతుంది.








హీరో రామ్ ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇస్మార్ట్ శంకర్ కు సీక్వెల్ గా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ వేసవి కానుకగా విడుదల కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి శివరాత్రి సందర్భంగా థియేటర్లోకి రావాల్సి ఉన్నా.. ఏప్రిల్ లేదా మేలో రిలీజ్ కానుంది.

లైగర్ సినిమా డిజాస్టర్ తర్వాత డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. రామ్ పోతినేనితో కొత్త సినిమా షురూ చేశారు. ఇవాళ ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. వీరిద్దరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సినిమాకు సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ అనే సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి గతంలోనే పూరి ఓ ప్రకటన చేయగా, తాజాగా అధికారికంగా లాంచ్ చేశారు.

**పూజా కార్యక్రమంతో డబుల్ ఇస్మార్ట్ మూవీ లాంచ్**

ఈ రోజు కోర్ టీమ్ తో పాటు కొంతమంది ప్రత్యేక అతిథుల సమక్షంలో డబుల్ ఇస్మార్ట్ సినిమాను గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఛార్మి క్లాప్ కొట్టగా, హీరో రామ్ పోతినేనిపై పూరి జగన్నాథ్ స్వయంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 12 నుంచి ప్రారంభం అవుతుందని పూరీ ప్రకటించారు. ఈ చిత్రం డబుల్ మాస్, డబుల్ ఎంటర్టైన్మెంట్ గా ఉండబోతోందని చిత్ర బృందం ప్రకటించింది. పూరి కనెక్ట్స్ పై పూరీ జగన్నాథ్, ఛార్మి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. విషు రెడ్డి సీఈవోగా వ్యవహరిస్తున్నారు. డబుల్ ది ఎంటర్టైన్మెంట్! డబుల్ ది యాక్షన్! డబల్ ది మ్యాడ్నెస్! మేము తిరిగి వచ్చాం!! డబుల్‌ఇస్మార్ట్ మోడ్ ఆన్! అంటూ మూవీ లాంచింగ్ కు సంబంధించి కొన్ని ఫోటోలను హీరో రామ్ షేర్ చేశారు.

కంప్లీట్ ఫారిన్ బ్యాక్ గ్రౌండ్‌తో తెరకెక్కుతున్న శ్రీరామ్ ఆదిత్య మూవీలో యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న సంగతి విదితమే. ఈ సినిమాను కూడా సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఫిక్స్ అయ్యారట. అందుకు అనుగు ణంగా షూటింగ్ పూర్తి చేస్తున్నారట. మరోవైపు, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కు తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి.. మార్చి 8న రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ పూర్తైనట్లు తెలుస్తోంది.

గతేడాది సామజవరగమన మూవీ తో సూపర్ హిట్ కొట్టిన హీరో శ్రీవిష్ణు.. ఇప్పుడు రాజ రాజ చోర సీక్వెల్‌లో నటిస్తున్నారు. మరో యువ కథానాయకుడు సుధీర్ బాబు యాక్షన్ థ్రిల్లర్ హరోం హరలో యాక్ట్ చేస్తున్నారు. ఈ రెండు మూవీలు కూడా వేసవిలోనే విడు దల కానున్నాయి. మరోవైపు, అల్లరి నరేశ్- మల్లి అంకం ప్రాజెక్ట్ కూడా ఏప్రిల్ లోనే రిలీజ్ కానుందట. నారా రోహిత్ ప్రతినిధి-2 సమ్మర్ బరిలోనే దిగనుంది. మరి ఏ సిని మాలు రిలీజ్ అవుతాయో.. ఏవి వాయిదా పడతాయో చూడాలి.









## కిస్మత్ ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు



నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వ దేవ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న బడ్డీ కామెడీ ఎంటర్ టైనర్ కిస్మత్'. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలో పోషిస్తున్నారు. రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిహెచ్ భానుప్రసాద్ రెడ్డి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించింది. ప్రీలిజ్ ఈవెంట్ లో అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. కిస్మత్ టీంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. దర్శకుడు శ్రీనాథ్ గారు చెప్పిన కథ చాలా నచ్చింది. ఈ సినిమాలో నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ విషయంలో క్రెడిట్ అంతా దర్శకుడికి దక్కుతుంది. ఆయన చాలా క్లారిటీ వున్న దర్శకుడు. ఇదొక క్రైమ్ కామెడీ సినిమా. ఈ సినిమాని థియేటర్ లో చూడకపోవడం క్రైమ్(నవ్వుతూ) తప్పకుండా అందరూ ఫిబ్రవరి 2న సినిమాని థియేటర్స్ లో చూడాలి. శ్రీనివాస్ అవసరాలతో కలసి పని చేయడం ఆనందంగా వుంది. నరేష్ అగస్త్య, విశ్వ దేవ్ వండర్ ఫుల్ యాక్టర్స్. వారితో కలసి పనిచేయడాన్ని చాలా ఎంజాయ్ చేశాను. రాజు గారు సినిమా పట్ల ప్యాషన్ వున్న నిర్మాత. అలాగే భానుగారు కూడా చాలా సపోర్ట్ చేశారు. మార్క్ కే రాబిన్ గారు చాలా చక్కని మ్యూజిక్ ఇచ్చారు. ఈన సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. తప్పకుండా అందరూ సినిమా చూడాలి. సినిమా చాలా యంగేజింగ్ గా వుంటుంది. ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది" అన్నారు.

## గామి ఫస్ట్ లుక్

మాస్ క దాస్ విశ్వక్ సేన్ ప్రేక్షకులలో తనదైన ముద్ర వేసుకున్నారు. కమర్షియల్ ఎం టర్‌టైనర్లు చేయడంతో పాటు యూనిక్ కాన్సెప్టతోనూ ప్రయోగాలు చేస్తున్నారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో విశ్వక్ సేన్ చేస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'గామి'. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మి స్తున్నారు. ఈ అడ్వెంచర్ డ్రామాని వి సెల్యు లాయిడ్ సమర్పి స్తోంది. ఈ చిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు.

తాజాగా మేకర్స్ హైదరాబాద్ కామిక్ కాన్లో ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ను లాంచ్ ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. అఘోరా గెటప్‌లో విశ్వక్ సేన్ ఆశ్చర్యపరిచారు. చుట్టూ చాలా మంది అఘోరాలు అతనిని తాకడానికి ప్రయత్నిస్తారు. పోస్టర్ టెర్రిఫిక్ గా వుంది. డార్క్ మిస్టీరియస్ ఫీలింగ్‌ని కలిగిస్తోంది. ఆడియన్స్ లో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ 'శంకర్' అనే అఘోరాగా కనిపించనున్నారు. తనకి చాలా రేర్ కండీషన్ వుంటుంది. అతను ఏ మానవ స్పర్శను అనుభవించ లేదు' అని మేకర్స్ అనౌన్స్ చేశారు. పోస్టర్‌పై అనే ట్యాగ్‌లైన్ వుంది. ఇది ఆ పాత్ర భావోద్వేగ సంఘర్షణ యొక్క లోతును తెలిజేస్తుంది. దర్శకుడు విద్యాధర్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో అఘోరా సెటప్తో పాటు, రెండు విభిన్నమైన సెటప్స్, ఇతర పాత్రలు ఉన్నాయి. ప్రమోషన్స్ లో వాటి గురించి రివిల్ చేస్తాం"అన్నారు.



## ఉత్సవం ఖచ్చితంగా హిట్ అవుతుంది

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్నిల్ పిక్చర్స్ సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అతిథులుగా హాజరైన ఈ టీజర్ లాంచ్ వేడుక గ్రాండ్ గా జరిగింది.

'కళాకారుడు చనిపోవచ్చుగానీ కళ చనిపోకూడదు' అంటూ ప్రకాష్ రాజ్ వాయిస్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ఎమోషనల్ రోలర్ కోస్టర్ అనుభూతిని ఇచ్చింది. టీజర్ లో ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, నాజర్, రాజేంద్ర ప్రసాద్, ఎల్.బి. శ్రీరామ్, అలీ, ప్రేమ, ఆమని, ప్రియదర్శి లాంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో కనిపించడం కన్నులపండగలా వుంది. యంగ్ హీరో దిలీప్ ప్రకాష్ స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా వుంది. దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా పాత్రలని ప్రజెంట్ చేసిన తీరు చాలా ఆసక్తిరకంగా వుంది. దర్శకుడు అర్జున్ సాయి ఇంతమంది వెర్సటైల్ యాక్టర్స్, వారి పాత్రల్లోని ఎమోషన్ ని టీజర్ లో అద్భుతంగా చూపించారు. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ మనసుని హత్తుకునేలా వుంది. రసూల్ ఎల్లోర్ వండర్ ఫుల్ విజువల్స్ అందించారు. ప్రొడక్షన్ డిజైన్, నిర్మాణ విలువలు టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి టీజర్ 'ఉత్సవంపై చాలా ఆసక్తిని పెంచింది.



టీజర్ లాంచ్ ఈవెంట్ లో హాస్య బ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ.. నటులు, నట జీవితం అంటే నాకు ఒక ఎమోషనల్ ఎటాచ్మెంట్. ఆర్ట్ ఈజ్ లాంగ్.. లైఫ్ ఈజ్ షార్ట్. చివరి వరకూ మిగిలిపోయేది కళ మాత్రమే. కళా కారులందరినీ ఒక్క చోటికి చేర్చి వీరిపై ఒక సినిమా చేయాలని ఆలోచన చేసిన దర్శకుడు అర్జున్ సాయికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇలాంటి సినిమాలు ఎన్నుకోవాలంటే ధైర్యంతో పాటు సినిమాటిక్ గా చెప్పే నేర్పు కావాలి. ఇంతమంది నటీనటులని ఒక్క చోటికి చేర్చి చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. అందరూ అద్భుతమైన నటన ప్రదర్శించారు. నిజంగా ఈ సినిమా 'ఉత్సవం'లా వుంటుంది. ఖచ్చితంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. విభిన్నమైన కథలని ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. కళకు ఆయువుపట్టు నాటకరంగం. తప్పకుండా ఈ చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను. హీరో దిలీప్ చక్కని నటన కనపరిచాడు. రంగస్థలం గురించి, ఈ సినియా గురించి దర్శకుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకొని 'ఉత్సవం' తీర్చిదిద్దారు. తప్పకుండా ఈ చిత్రం అందరినీ అలరిస్తుంది" అన్నారు.

హీరో దిలీప్ మాట్లాడుతూ.. కలర్ ఫుల్, ఎమోషనల్ జర్నీ, కంటెంట్ బేస్ట్ 'ఉత్సవం' సినిమాతో పరిచయం కావడం గర్వంగా, గౌరవంగా వుంది. నన్ను నమ్మి ప్రోత్సహించిన నిర్మాతకు కృ తజ్ఞతలు. మా సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. ప్రేక్షకులు ఆశీస్సులు, ఆదరణ మా సినిమా కావాలి" అని కోరారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044